95 NEWS
ప్రతిక్షణం ప్రజాక్షేమం కోసం
ఎలక్ట్రానిక్ మీడియా
తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్

# 95 న్యూస్ పేపర్

ఎడిటర్ :ఎస్ కె. సిరాజుల్

సంపుటి 03 సంచిక 128

శుక్రవారం జూలై 31, 2026 పేజీలు 8 వెల-5




# మోదీ అధ్యక్షతన రక్షణ వ్యవహారాలపై

## క్యాబినెట్ కమిటీ కీలక భేటీ



**మోదీ అధ్యక్షతన రక్షణ వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ కీలక భేటీ**

- మోదీ అధ్యక్షతన జరిగా భేటీ
- ఇరాన్--అమెరికా ఉద్రిక్తతలపై చర్చ
- దేశ భద్రతపై సమీక్ష
- హర్మూజ్ పరిస్థితులపై ఆరా
- చమురు రవాణాపై ప్రత్యేక దృష్టి
- ప్రత్యామ్నాయ సముద్ర మార్గాల పరిశీలన
- దిగుమతులు--ఎగుమతులపై సమీక్ష
- విదేశాల్లో భారతీయుల భద్రతపై చర్చ
- కీలక శాఖల ప్రజెంటేషన్లు
- పలువురు కేంద్ర మంత్రులు హాజరు

2లో

## ప్రశ్నలు రూపొందించిన వారే అనువదించారు!

### – 'నీట్' లీకేజీకి కీలక కారణం




2లో

## ఇ-20 పెట్రోల్‌తో

### మైలేజ్ తగ్గుతుంది.. కానీ: గడ్కరీ



2లో

# తెలంగాణ విద్యారంగం బలోపేతానికి కృషి

## కార్పొరేట్‌కు దీటుగా పాఠశాలల అభివృద్ధి



తెలంగాణను విద్యాపరంగా అగ్రగామిగా నిలబెట్టేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. స్కూళ్లను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేసేందుకే రాష్ట్ర బడ్జెట్‌లో ఏకంగా 9 శాతం నిధులను ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. ఓట్ల రాజకీయం కోసం కాకుండా, పిల్లల బంగారు భవిష్యత్తును దిద్ది తీర్చాలనే ఏకైక లక్ష్యంతోనే విద్యాశాఖ బాధ్యతలను తాను స్వయంగా పర్యవేక్షిస్తున్నానని తెలిపారు. గతంలో ఉన్నవారు ఇరిగేషన్ శాఖను ఎంచుకుంటే, నేను విద్యాశాఖ బాధ్యతను నా వద్దే ఉంచుకున్నా. 80 వేల పుస్తకాలు చదివానన్న నాయకుడి కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయింది.

2లో

- పిల్లల భవిష్యత్ తీర్చి దిద్దేందుకే విద్యాశాఖ చూస్తున్నా
- పిల్లలను హాస్టళ్లలో వేయడంతో దెబ్బతింటున్న కుటుంబ బంధాలు
- మండలం క్లస్టర్‌గా విద్యా ప్రణాళిక రూపొందిస్తున్నాం
- ఉపాధ్యాయుల పదోన్నతలపై అనుమానాలు వద్దు
- 2034 వరకు నేనే ముఖ్యమంత్రిగా ఉంటా
- సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

## నేరస్తులను కాపాడడమే వైఎస్సార్‌సీపీ నైజం



- మంత్రి కొలుసు పార్థసారథి
- పేదవాడి ప్రాణాల కంటే నేరస్థులకు కొమ్ముకాయడం దారుణం
- రక్షణ కల్పించే పోలీసులపై దాడులు ఖండనీయం
- బాధిత గొర్రెల కాపరి కుటుంబానికి రూ.10 లక్షల సాయం
- బాధిత కుటుంబానికి సొంత ఇల్లు కట్టిస్తాం
- చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు

2లో

## ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరద.. 30 గేట్లు ఎత్తి నీరు విడుదల



2లో

పెద్దపల్లి: పెద్దపల్లి జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు ఎగువ నుంచి భారీగా వరద వచ్చి చేరుతోంది. అధికారులు 30 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు.

## వాయుగుండం ప్రభావంతో

# భారీ వర్షాలు



- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు
- అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2లో

వాయుగుండం ప్రభావం నేపథ్యంలో భారీ వర్ష్షాలు కురిసే అవకావంఉండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఛత్తీస్‌గఢ్ మీదుగా పయనిస్తున్న తీవ్ర వాయుగుండం, చురుగ్గా ఉన్న నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలంగాణవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక చేసింది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయిలో రెవెన్యూ యంత్రాంగం అన్ని శాఖలతో సమన్వయం చేసుకొని నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఆపదలో ఉన్నవారికి సాయం

# చేయడమే సంతృప్తి

### నారా భువనేశ్వరి

- ఎన్టీఆర్ ట్రస్ట్‌తో 29 ఏళ్లుగా ప్రజాసేవ
- కుప్పం ప్రజల ప్రేమాభిమానాలే కొండంత బలం
- మహిళలు ధైర్యంగా ముందడుగు వేయాలి
- టీం వర్క్‌తోనే విజయాలు సాధ్యం
- అనారోగ్యంతో మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ

2లో



# అంగన్‌వాడీ వ్యవస్థ మరింత బలోపేతం

- అంగన్‌వాడీ టీచర్ల నుంచి నేరుగా సలహాల స్వీకరణ
- జిల్లాల వారీగా ప్రత్యేక సదస్సుల నిర్వహణ
- అధికారులతో సమీక్షించిన మంత్రి సీతక్క

అంగన్‌వాడీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. అందులో భాగంగా అంగన్‌వాడీ టీచర్ల నుంచి నేరుగా సలహాలు, సూచనలు స్వీకరించేందుకు జిల్లాల వారీగా ప్రత్యేక సదస్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పనితీరుపై మంత్రి సీతక్క ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల సమస్యలను తక్షణమే గుర్తించి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. టీచర్లు, ఆయాలకు అందించే నూతన యూనిఫామ్‌లను పరిశీలించి, అక్టోబర్ మొదటి వారంలోగా వాటిని సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అలాగే ప్రస్తుతం 17 ఉన్న శిశు దత్తత కేంద్రాలను విస్తరించి ప్రతి జిల్లాలోనూ ఒక అడాప్షన్ సెంటర్ ఉండేలా చూడాలన్నారు. ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి సంబంధించి ఇప్పటికే 16 జిల్లాల్లో నోటిఫికేషన్లు ఇచ్చామని అధికారులు తెలిపారు. మిగతా జిల్లాల్లో కలెక్టర్లతో మాట్లాడి నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు.

2లో





# సంపాదకీయం

## ప్రతిఘటనతోనే ప్రజాస్వామ్యం పునరుద్ధరణ







రాజ్యాంగబద్ధ ప్రజాస్వామిక సమాజంలో వీధి నిరసన న్యాయసమ్మతమేనా? ఎన్నికలలో పోటీచేయడానికే ప్రాధాన్యమివ్వడం కాకుండా శాంతియుత, ప్రజాస్వామిక ప్రతిఘటనే ప్రతిపక్షాల పురోగతికి సరైన మార్గమని నేను ఇదే కాలమ్‌లో చేసిన వాదనకు ప్రతిస్పందనగా పలువురు నాకు ఆ ప్రశ్న వేశారు. భారతీయ జనతా పార్టీ ఐటీ సెల్ చీఫ్, దర్బారీ మీడియా యాంకర్--ఇన్--చీఫ్, అధికార పార్టీని సమర్థించే విద్యావేత్తలు నా వాదనపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ఆ వాదన ప్రజాస్వామ్య వ్యతిరేకమని, రాజ్యాంగ విరుద్ధమని, జాతి--వ్యతిరేకమని తప్పుపట్టారు.

అసాధారణంగా జరిగిన యువజనుల నిరసన పాలక పార్టీ వర్గాలకు కలిగించిన నిరుత్సాహం నుంచే ఆ విమర్శలు వచ్చాయనేది స్పష్టం. ప్రజల్లో ప్రగాఢంగా ఉన్న భయసంకోచాలకు తెరదించిన అపూర్వ ప్రజా నిరసన అది. నా వాదనపై వచ్చిన విమర్శల్లో నిజాయితీ లోపించింది. విమర్శకులు చాలా తెలివిగా, తమకు అనుకూలంగా నా వాదనలోని 'శాంతియుత, ప్రజాస్వామిక' అనే పదబంధాన్ని విస్మరించారు. ప్రజల్లో విభేదాలు సృష్టించి, మత సామరస్యాన్ని దెబ్బతీసిన రథయాత్రతో అధికారానికి వచ్చినవారు, న్యాయ, రాజ్యాంగ నియమాలను ఉల్లంఘించినవారు వ్యవస్థలను గౌరవించడం గురించి ఉపన్యాసాలు ఇవ్వడం ప్రారంభించారు. రిజర్వేషన్లను వ్యతిరేకించినవారు, సామాజిక న్యాయ భావననే అంగీకరించనివారు స్వతంత్ర భారతదేశంలో పౌర శాసనోల్లంఘనకు వ్యతిరేకంగా అంబేడ్కర్ చేసిన వాదనలను ఉటంకిస్తున్నారు.

వాళ్ల విమర్శలు ఇలా ఉన్నాయి: ఒక ప్రజాస్వామిక వ్యవస్థలో ఒక సమస్యను, ఎన్నికైన ప్రజాప్రతినిధులను విస్మరించి, రాజ్యాంగ సంస్థలను ఉపేక్షించి, వీధి నిరసన ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లేందుకు ప్రజలను సమీకరించడం సమర్థనీయమేనా? సమస్యలు, వివాదాలను పరిష్కరించుకునేందుకు రాజ్యాంగ సంస్థలను గౌరవించవలసిన అవసరం లేదా? వీధి నిరసనలు అంటే మూకస్వామ్యాన్ని స్వాగతించడం కాదా? మూకస్వామ్యం ప్రబలమయితే నిర్ణయాలు సహేతుకంగా తీసుకోవడం ఎలా సాధ్యమవుతుంది? మూకస్వామ్యం అరాచకానికి దారితీసి రాజ్యాంగబద్ధ పాలనను అసాధ్యం చేయదా? ఇది సమాజంలోని అణగారిన వర్గాల శ్రేయస్సుకు ఎలా దోహదం చేస్తుంది?

ఈ ప్రశ్నలు నిరపాయకరమైనవిగా కనిపిస్తున్నాయి. అయితే వాటిలో లోపాలు ఉన్నాయి. రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యంలో సంస్థలు సక్రమంగా పనిచేస్తాయనే సునిశ్చిత విశ్వాసంతోనే ఆ ప్రశ్నలు వేయడం జరిగింది. రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యంలో సంస్థలు, వ్యవస్థలు సక్రమంగా ఉంటాయనేది ఒక మిథ్య. సమీకృతమైన ప్రజలు ఉన్మాద హంతక మూకలు కారు. ఒక ఉమ్మడి లక్ష్యంతో అనియతంగా సమావేశమైన జన బాహుళ్యమది. అలిఖిత నైతిక నియమావళి వారి ప్రవర్తనను నిర్దేశిస్తుంది. దీనిని మరింత వివరంగా చూద్దాం.

ఆధునిక ప్రజాస్వామ్యాలు ప్రారంభంకాక ముందు లేదా వాటి తొలిదశలో ప్రజా సమూహాలు అందరికీ ఆమోదయోగ్యమైన, అప్పటికే సంప్రదాయపరంగా ఉన్న హక్కులను, పద్ధతులను అనుసరించేవని చరిత్రకారులు వివరించారు. 18వ శతాబ్దిలో ఇంగ్లాండ్‌లోని పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా అప్పటి ప్రజలు లాభాపేక్షలేని 'నైతిక ఆర్థిక వ్యవస్థ'ను (మోరల్ ఎకానమీ) కోరుకున్నారని ఈపీ థాంప్సన్ వివరించారు. సమష్టి శ్రేయస్సుకు భంగం కలగని రీతిలో ప్రజలు తమ ఆర్థిక, సామాజిక జీవితంలో వ్యవహరించేవారని ఆయన పేర్కొన్నారు. కాబట్టి, పాలనలో ప్రజల భాగస్వామ్యం అన్న భావనను ఉదారవాద ప్రజాస్వామ్యం కొత్తగా ఆవిష్కరించలేదు. సుదీర్ఘకాలంగా ఆచరణలో ఉన్న అసెంబ్లీలు, పిటిషన్లు, ప్రజాసమూహాల ఉమ్మడి నిరసన మొదలైన పద్ధతులను ఆధునిక ప్రజాస్వామ్యాలే వ్యవస్థీకృతం చేశాయి.

అందువల్ల, ప్రజాప్రతిఘటన లేదా 'కలహశీల రాజకీయాల'ను ఆధునిక ప్రజాస్వామ్యాలు రూపుమాపలేవు. ప్రజాస్వామ్యం పనిచేసే తీరుతెన్నులలో అవి అంతర్భాగాలు. జవాబుదారీతనంతో కూడిన క్రమబద్ధమైన ప్రజాస్వామిక ఆచరణతో పాటు క్రమపద్ధతిలో లేని సామాన్య ప్రజల ఉమ్మడి కార్యాచరణ కూడా పనిచేసే ప్రజాస్వామ్య సజీవ లక్షణం. నిరసన ప్రదర్శనలు, సమ్మెలు, ధర్నాలు, బాయ్‌కాట్‌లు, శాసనోల్లంఘన మొదలైన అనియత పద్ధతుల రూపేణా తమ డిమాండ్లను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లేందుకు సామాన్య పౌరులు ప్రయత్నిస్తుంటారు. ప్రజా ఉద్యమాలు ప్రజాస్వామిక వైఫల్యానికి చిహ్నాలు కావని పశ్చిమ యూరోప్‌లో గత అయిదు శతాబ్దాల కాలంలో సామాన్య ప్రజల ఉమ్మడి కార్యాచరణను నిశితంగా అధ్యయనం చేసిన చార్లెస్ టిల్లీ అనే చరిత్రకారుడు అభిప్రాయపడ్డారు. ప్రజాఉద్యమాలు వాస్తవానికి ప్రజాస్వామిక పాలన పరిణామ క్రమంలో ఉద్భవించినవేనని ఆయన అన్నారు. అవి వ్యవస్థ పట్ల శత్రుపూర్వకమైనవి కావు. ప్రజా నిరసనలు తరచూ వ్యవస్థాగత సంస్కరణలకు దారితీస్తాయి. వ్యవస్థల సానుకూల ప్రతిస్పందన ప్రజలు మరింతగా సంఘటితమయ్యేందుకు ఉద్దీపన అవుతుందని చార్లెస్ టిల్లీ నిర్ధారించారు.

గ్లోబల్ సౌత్ (ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా) ప్రజాస్వామిక వ్యవస్థల్లో ప్రజాసమీకరణల ప్రత్యేక పాత్రను గుర్తించడం చాలా ముఖ్యం. 20వ శతాబ్దంలో వలసపాలన నుంచి విముక్తమైన చాలా దేశాలు ఉదారవాద ప్రజాస్వామ్యాన్ని అనుసరించాయి. అయితే చాలా దేశాలలో ఆ పాలనా పద్ధతులు ప్రభావశీలంగా అమలయేందుకు అవసరమైన సంస్థాగత ప్రాతిపదికలు బలహీనమైనవి. భారత్ లాంటి ప్రజాస్వామిక సమాజంలో ప్రజా ఉద్యమాలు, నిరసనలు సంస్థాగత లోపాలు, లొసుగులను అధిగమించేందుకు దోహదం చేస్తున్నాయి. భారత్‌లో పెద్ద ఎత్తున ప్రజ్వరిల్లే ప్రజా నిరసనలు సంస్థాగత వైఫల్యాలకు అత్యవసర ప్రతిస్పందనలు కావని, భారత ప్రజాస్వామ్య తార్కికతలో అవి అంతర్భాగాలని దీపేశ్ చక్రవర్తి అన్నారు. సమస్యల పరిష్కారానికి రాజ్య వ్యవస్థపై ఒత్తిడి తెచ్చేందుకు మూకుమ్మడి నిరసనలు అనేవి ప్రభావశీలంగా పనిచేస్తున్నాయి, సందేహం లేదు. అసమానతల సమాజంలో ప్రజా నిరసనలు ప్రజాస్వామ్య పరిపుష్టికి తోడ్పడతాయని, అవి ప్రజాస్వామ్యానికి ప్రతికూలతలు కావని భారత్, బ్రెజిల్, దక్షిణాఫ్రికాలలో ప్రజా ఉద్యమాలను తులనాత్మకంగా అధ్యయనం చేసిన పాట్రిక్ హెల్లర్ అభిప్రాయపడ్డారు. న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పోటెత్తిన యువజనుల నిరసన అసాధారణ నేపథ్యాన్ని మనం అంగీకరించాలి. వర్తమాన భారతదేశం సాధారణంగా పనిచేస్తున్న ప్రజాస్వామ్యం కాదు. ప్రజాస్వామిక జవాబుదారీతనం, ప్రతిస్పందనాత్మక స్వభావం కనిపించని కాలమిది. అవధులు లేని సంపూర్ణ అధికారాలకు పాలకులు ఆరాటపడుతున్నారు. తమ విధానాలపై ప్రజల అభిప్రాయాలను అలక్ష్యం చేస్తున్నారు. ప్రధాన స్రవంతి మీడియా ప్రభుత్వానికి పూర్తి విధేయత చూపుతోంది. పాలనపై విమర్శలకు ప్రాధాన్యమివ్వడం లేదు. అలాగే రాజ్యాంగబద్ధ సంస్థలూ అధికారపక్షం రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తున్నాయి.

# నేరస్తులను కాపాడడమే వైఎస్సార్‌సీపీ నైజం

మొదటి పేజీ తరువాయి

**మంగళగిరి, జూలై 30 :**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు మంచి భవిష్యత్తును, ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా వేగంగా అడుగులు వేస్తోందని గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. అభివృద్ధిపై వస్తున్న మంచి పేరును చూసి ఓర్వలేక వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల దృష్టిని మరల్చేందుకు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. పేద గొర్రెల కాపరి దానయ్య మరణానికి కారణమైన నిందితుడిని పరామర్శించడానికి వెళ్లడం జగన్ దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు.

**మహిళా అధికారిపై దాడి దారుణం**

భద్రతా విధుల్లో ఉన్న మహిళా పోలీస్ అధికారిపై వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు దౌర్జన్యానికి దిగడాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. విధులు నిర్వర్తిస్తున్న మహిళా అధికారిపై పిడిగుద్దులు కురిపిస్తూ దాడి చేయడం ఆ పార్టీ నేర ప్రవృత్తికి నిదర్శనమని మండిపడ్డారు. చట్టాన్ని తొంగలో తొక్కి దౌర్జన్యాలు చేసే పార్టీకి ప్రజాస్వామ్యంలో ఉండే అర్హత లేదన్నారు.

**బాధిత కుటుంబానికి రూ.10 లక్షల సాయం**

చనిపోయిన పేద గొర్రెల కాపరి దానయ్య కుటుంబాన్ని ఏ ఒక్క వైఎస్సార్‌సీపీ నాయకుడూ పట్టించుకోలేదని విమర్శించారు. ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించారని, బాధిత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరపున రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించామని తెలిపారు. హౌసింగ్ డిపార్ట్‌మెంట్ తరపున ఆ కుటుంబానికి సొంత ఇల్లు కట్టించి ఇస్తామని ప్రకటించారు.

**అభివృద్ధిని తొక్కేయడానికే ఈ డ్రామాలు**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రానికి వస్తూ వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తుంటే, ఆ అభివృద్ధి చర్చను తొక్కేయడానికే జగన్ డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# ఆపదలో ఉన్నవారికి సాయం చేయడమే సంతృప్తి

మొదటి పేజీ తరువాయి

**కుప్పం, జూలై 30 :**
ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచి సాయం చేయడంలోనే నిజమైన సంతృప్తి లభిస్తుందని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్‌లో 29 ఏళ్లుగా తన ప్రయాణం ప్రజాసేవకే అంకితమైందని పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గంలో నాలుగు రోజుల పర్యటనలో భాగంగా మహిళలకు కుట్టు మిషన్లు, చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు, వినికిడి యంత్రాలను ఆమె పంపిణీ చేశారు.

**మహిళలకు ఆర్థిక చేయూత**

కుటుంబం సంతోషంగా ఉండాలంటే మహిళల పాత్ర కీలకమని భువనేశ్వరి తెలిపారు. మహిళలకు ఉపాధి అవకాశాలు, ఆర్థిక చేయూత కల్పించేందుకు కుప్పంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఉత్పత్తుల విక్రయాల ద్వారా వచ్చే లాభాన్ని తిరిగి మహిళలకే అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

**సమష్టి కృషి ఎంతో అవసరం**

ఏ రంగంలోనైనా విజయాన్ని సాధించాలంటే సమష్టి కృషి ఎంతో కీలకమని భువనేశ్వరి అన్నారు. చల్లపల్లి ఎన్టీఆర్ స్కూల్ ద్వారా అనాథ పిల్లలకు ఉచితంగా విద్యను అందిస్తున్నందుకు ఎంతో సంతృప్తిగా ఉందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్‌కు దాతలు అందిస్తున్న సహాయం మరువలేనిదని తెలిపారు.

**కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ**

కుప్పంలో పలు ఆలయాలను దర్శించుకున్న భువనేశ్వరి, అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన టీడీపీ కార్యకర్తలు అన్వర్ బాషా, చిన్ని నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్థానిక ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు

మొదటి పేజీ తరువాయి

గురువారం రెవెన్యూ, విపత్తు నిర్వహణ (డిజాస్టర్ మేనేజ్‌మెంట్) అధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో గడచిన రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు, రాబోయే రెండు రోజుల్లో కురిసే వర్షాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. వాగులు, వంకలు, చెరువులు, జలాశయాల వద్ద ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలి. ప్రమాదకర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేస్తూ, అవసరమైతే వెంటనే సురక్షిత ప్రాంతాలు లేదా పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్, విద్యుత్, నీటిపారుదల, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి. ఎక్కడైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడితే తక్షణమే స్పందించి సహాయక చర్యలు అందించాలని సూచించారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా రవాణా, విద్యుత్, తాగునీటి సరఫరాకు ఆటంకం కలగకుండా చూడాలి. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా(హైడ్రా, జిహెచ్ ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సాధారణ జీవనానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నాలుగు రోజుల క్రితం వరకు రాష్ట్రంలో 30శాతం మేర ఉన్న వర్షపాతం లోటు, గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో భర్తీ అయి దాదాపు సాధారణ స్థాయికి చేరుకుందని మంత్రి తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం గురు, శుక్రవారాల్లో రాష్ట్రంలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వివిధ జిల్లాలకు అలర్ట్‌లు జారీ అయ్యాయని మంత్రి తెలిపారు. ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశామని అలాగే నిజామాబాద్, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశామని తెలిపారు. వచ్చే రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే జిల్లాలపై ప్రధానంగా దృష్టి సారించాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తుగానే చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

# ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరద.. 30 గేట్లు ఎత్తి నీరు విడుదల

మొదటి పేజీ తరువాయి

పెద్దపల్లి: పెద్దపల్లి జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు ఎగువ నుంచి భారీగా వరద వచ్చి చేరుతోంది. అధికారులు 30 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 4.50 లక్షల క్యూసెక్కులు, ఔట్ ఫ్లో మొత్తం 3.90లక్షల క్యూసెక్కులుగా నమోదైంది. ప్రాజెక్టులో పూర్తిస్థాయి సామర్థ్యం 20.17 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం నీటి నిల్వ 19.70 టీఎంసీలుగా ఉంది. గేట్లు ఎత్తిన నేపథ్యంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. మత్స్యకారులు, రైతులు గోదావరిలోకి వెళ్లొద్దని సూచించారు.

# మోదీ అధ్యక్షతన రక్షణ వ్యవహారాలపై

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: ప్రధాని మోదీ అధ్యక్షతన రక్షణ వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ సమావేశమైంది. ఇరాన్–అమెరికా మధ్య ఉద్రిక్తతలు మరోసారి పతాకస్థాయికి చేరుకున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ప్రస్తుతం కొనసాగుతున్న అంతర్జాతీయ సంఘర్షణలు, వాటి వల్ల కలిగే భద్రతాపరమైన పరిణామాలు, దేశ ఎగుమతులు, దిగుమతుల్లో ఏర్పడే అంతరాయాలు, విదేశాల్లోని భారతీయ పౌరుల భద్రత, నావికుల రక్షణ గురించి ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది.

భారత్‌కు చమురు రవాణాలో కీలకమైన హర్మ్యూజ్‌లో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో భారత్‌కు సరకు రవాణాలో ఇబ్బందులు ఎదురవ్వకుండా తీసుకుంటున్న చర్యలపై ప్రధాని ఆరా తీసినట్లు సమాచారం. నల్ల సముద్రం, ఎర్ర సముద్రం, గల్ఫ్ ఆఫ్ ఎడెన్ మార్గాలను ప్రత్యామ్నాయంగా ఉపయోగించుకోవడంపైనా చర్చించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. పెట్రోలియం, సహజవాయువు, ఎరువులు తదితరాల దిగుమతికి తీసుకుంటున్న చర్యలపై ఆయా శాఖలు ప్రజెంటేషన్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులు కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. ఈ భేటీలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగశాఖ మంత్రి జైశంకర్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా, వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్, నౌకాయాన శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్, పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి పాల్గొన్నారు.

# ప్రశ్నలు రూపొందించిన వారే అనువదించారు!

మొదటి పేజీ తరువాయి

ప్రశ్నపత్రాల రూపకల్పనలో భాగస్వాములైన నిపుణులే వాటిని అనువాదం చేయడం నీట్ పేపర్ లీక్‌కు కారణాల్లో ఒకటని తెలిసింది. ఈ విషయాన్ని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కి సీబీఐ అనధికారికంగా తెలియజేసిందని, అధికారిక సిఫార్సుల్లోనూ దీనిని పొందుపరచనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

పశ్నపత్రం రూపకల్పన సమయంలో నిపుణులను ప్రతిరోజూ ఇంటికి తిరిగి వెళ్ళడానికి అనుమతించారు. ఇందులో భాగస్వాములైన వారిలో కొందరు ఆ ప్రశ్నలను గుర్తుపెట్టుకొని, వాటిని ప్రైవేటు కోచింగ్ తరగతులకు హాజరయ్యే కొంతమంది విద్యార్థులతో పంచుకున్నారు. అయితే, వారికి ఇవే ప్రశ్నలు వస్తాయని నేరుగా చెప్పకుండా 'అతి ముఖ్యమైనవి' అని చెప్పారు. భౌతిక, రసాయన, జీవశాస్త్ర పేపర్లు రూపొందించిన ముగ్గురు మహారాష్ట్రకు చెందిన ఉపాధ్యాయులు ఇందుకు బాధ్యులుగా సీబీఐ గుర్తించింది.

నీట్–2026లో చోటుచేసుకున్న అవకతవకలు, 2024లో జరిగిన లీకేజీకి పూర్తి భిన్నమని దర్యాప్తు వర్గాలు పేర్కొన్నాయి. గతంలో ఓ లీకేజీ ముఠాతో ఒక పరీక్షా కేంద్రం నిర్వాహకుడు కుమ్మక్కై ప్రశ్నాపత్రాల చోరీ చేసి పంపిణీ చేసినట్లు తెలిపాయి. నాటి కేసును దర్యాప్తు చేసిన సీబీఐ.. ప్రశ్నపత్రం తరలింపులో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై ఎన్‌టీఏకు అనేక సూచనలు చేసినా తాజాగా లీకేజ్ చోటుచేసుకోవడం గమనార్హం.

మరోవైపు, ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు చేసిన సీబీఐ.. ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది. అందులో ప్రస్తావించిన 13 మంది నిందితులు ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు.

# ఇ-20 పెట్రోల్‌తో

## మైలేజీ తగ్గుతుంది.. కానీ: గడ్కరీ

మొదటి పేజీ తరువాయి

20 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ వాడకంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇ–20 పెట్రోల్ వాడకం వల్ల మైలేజీ 2 నుంచి 6 శాతం మేర తగ్గుతుందన్నారు. వాహన రకం, అది ఏ సంవత్సరంలో తయారైంది? అనే దానిపై ఆధారపడి ఉంటుందన్నారు. ఈ మేరకు పార్లమెంట్‌లో ఓ ఎంపీ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు.

ఇ–20 వాడకం వల్ల వాహనంలో గానీ, ఇంజిన్‌లో గానీ ఇప్పటివరకు ఎలాంటి సమస్యలు తలెత్తలేదని గడ్కరీ అన్నారు. ఇ–10 ఇంధనంతో పోలిస్తే ఇ–20 పెట్రోల్ 30 శాతం కర్బన ఉద్గారాలను తగ్గిస్తుందన్నారు. అంతేకాకుండా యాక్సిలరేషన్ మెరుగవుతుందన్నారు. బీఎస్–×××, బీఎస్–×ఎ, బీఎస్ –ఎ× ఈ10 (గ్యాసోలిన్) టూ వీలర్, ఫోర్ వీలర్ వాహనాల్లో ఇ20 పెట్రోల్ వాడకాన్ని అంచనా వేయడానికి ־ూ־ూ×, ు×ూవీ, ×ూజ సంయుక్తంగా ఓ అధ్యయనం జరిపాయన్నారు. వాహన నిర్వహణ ఖర్చులు పెరుగుతాయని, ఇంధన సామర్థ్యం తగ్గుతుందంటూ వస్తున్న విమర్శలను తోసిపుచ్చారు.

ఇథనాల్ బ్లెండెడ్ ప్రోగ్రామ్ 2001లోనే పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభమైందని మంత్రి గుర్తు చేశారు. 2006లో ఇ5 (ఇథనాల్ 5 శాతం) తీసుకురాగా.. ఉత్పత్తి సామర్థ్యం మేరకు క్రమక్రమంగా పెంచుకుంటూ వచ్చినట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 20 కోట్లకు పైగా ద్విచక్ర వాహనాలు, 3 కోట్లకు పైగా పెట్రోల్ కార్లు ఇ20 ఇథనాల్‌తో నడుస్తున్నాయని, ఆ వాహనాల్లో ఇప్పటివరకు ఎలాంటి సమస్యా తలెత్తలేదని మరోసారి స్పష్టం చేశారు.

# అంగన్‌వాడీ వ్యవస్థ మరింత బలోపేతం

మొదటి పేజీ తరువాయి

అంగన్‌వాడీల్లో పిల్లలకు అందుతున్న పోషకాహారం, వారి ఎదుగుదలపై శాంపిల్ సర్వే నిర్వహించి నివేదిక అందించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ నిధులు ల్యాప్స్ కాకుండా పూర్తి స్థాయిలో వినియోగించాలని అధికారులకు నిర్దేశిరచారు. అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. సచివాలయంలో మహిళా, శిశు సంక్షేమ శాఖపై మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసేందుకు జిల్లాల వారీగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలతో సదస్సులు నిర్వహించి వారి సూచనలు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో టాయిలెట్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. అలాగే అంగన్వాడీ టీచర్లు, ఆయాల యూనిఫార్మ్‌లను అక్టోబర్ మొదటి వారంలోగా సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో అడాప్షన్ సెంటర్లు ఏర్పాటు చేసే దిశగా చర్యలు వేగవంతం చేయాలని మంత్రి సీతక్క సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 17 అడాప్షన్ సెంటర్లు ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాల నియామక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇప్పటికే 16 జిల్లాల్లో నోటిఫికేషన్లు జారీ కాగా మిగిలిన జిల్లాల్లో కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల పోషకాహారం, ఎదుగుదలపై శాంపిల్ సర్వే నిర్వహించి, దాని ఆధారంగా పోషకాహార కార్యక్రమాలను మరింత మెరుగుపరచాలని పేర్కొన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు లాప్స్ కాకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి రూపాయిని సమర్థవంతంగా వినియోగించాలని మంత్రి అధికారులకు సూచించారు.

# తెలంగాణ విద్యారంగం బలోపేతానికి కృషి

మొదటి పేజీ తరువాయి

కానీ నా ప్రాధాన్యత ప్రాజెక్టులు కావు, పిల్లల చదువులే అని సీఎం అన్నారు. లక్షల మంది ఇంజనీరింగ్ పట్టాలు పొందుతున్నా, ఉద్యోగానికి దరఖాస్తు రాసుకోలేని పరిస్థితి రాకూడదని, విద్యా ప్రమాణాలను పెంచడమే తమ నైతిక బాధ్యత అని స్పష్టం చేశారు. చిన్నతనంలోనే పిల్లలను హాస్టళ్లలో వేయడం వల్ల కుటుంబ సంబంధాలు దెబ్బ తింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఒంటరిగా పెరిగే పిల్లలు పెద్దయ్యాక తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు పంపే ప్రమాదం ఉందన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులే తల్లిదండ్రుల స్థానంలో ఉండి పిల్లలకు సరైన మార్గదర్శనం చేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యామ్నాయంగా, ప్రతి మండలాన్ని ఒక క్లస్టర్‌గా తీసుకుని విద్యా ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. విద్యాబోధనలో అంతర్జాతీయ ప్రమాణాలు అందించేందుకు ఏటా 10 నుండి 12 మంది ఉపాధ్యాయులను 'స్టడీ లీవ్'పై విదేశాలకు పంపిస్తామని ప్రకటించారు. టీచర్ల ప్రమోషన్లు, బదిలీల బాధ్యతను తానే చూసుకుంటానని, అడగకుండానే ఒకటో తేదీన జీతాలు వేస్తున్నామని గుర్తుచేశారు. ఇదే క్రమంలో తన రాజకీయ ప్రస్థానంపై స్పందిస్తూ 2034 వరకు నేనే సీఎంగా ఉంటాను, ఎలాంటి సందేహాలు వద్దని ధీమా వ్యక్తం చేశారు. దీనిపై ఎవరూ ఎలాంటి అనుమానాలు, డౌట్లు పెట్టుకోవాల్సిన అవసరం లేదని ధీమా వ్యక్తం చేశారు. ఫిన్‌లాండ్, జర్మనీ పర్యటన ముగించుకుని వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఉపాధ్యాయుల బృందంతో ఇవాళ ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

# సికింద్రాబాద్ చిలకలగూడలో బోనాలు ఏర్పాట్లు సవ్యంగా నిర్వహించాలి అధికారులకు పద్మారావు గౌడ్ ఆదేశాలు

**సికింద్రాబాద్ జులై 30 ( 95 న్యూస్ )**
సికింద్రాబాద్ చిలకలగూడా కట్ట మైసమ్మ దేవాలయంలో జరిగే బోనాలు వేడుకల్లో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అధికార యంత్రాంగం సమన్వయంగా వ్యవహరించి అన్నీ ఏర్పాట్లు జరపాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన చిలకలగూడా కట్ట మైసమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనాలు ఏర్పాట్లను పరిశీలించారు. వివిధ విభాగాల అధికారులతో ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిలకలగూడ కట్ట మైసమ్మ దేవాలయం లో ఆగష్టు 9 తేదీన బోనాలు, 10న రంగం వేడుకలు జరుగుతాయని, పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. బోనం తో వచ్చే భక్తులకు ప్రత్యేకంగా క్యూ లైన్ లు ఏర్పాటు చేయాలని, బారికేడ్ లు ఏర్పాటు చేయాలని కోరారు. పోలీస్ లు సరైన సమన్వయం ఏర్పాటు చేసుకోవాలని, సీ సీ. కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పార్కింగ్, ట్రాఫిక్ మళ్లింపులను పద్ధతిగా చేపట్టాలని పద్మారావు గౌడ్ కోరారు. మున్సిపల్ అధికారులు రోడ్ల ప్యాచ్ వర్క్ లు పూర్తి చేయాలి, పారిశు



ద్ధ్య పనులు నిరంతం సాగించాలని, వీధి దీపాలు సవ్యంగా పనిచేయాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, కరెంట్ పోకుండా జాగ్రత్త పడాలని జనరేటర్ లు సిద్దంగా ఉంచుకోవాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా సూచించారు. జల మండలి ద్వారా మంచినీటి సరఫరా రెండు రోజులు చేపట్టాలని, మెడికల్ డిపార్టుమెంటు ద్వారా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని కోరారు. తమ క్యాంపు కార్యాలయం ద్వారా అన్నీ విభాగాల అధికారులు సమన్వయం ఏర్పాటు చేసుకోవాలని పద్మారావు గౌడ్ సూచించారు. బోనాలు సందర్భంగా కట్ట మైసమ్మ దేవాలయానికి అదనంగా నిధులను మంజూరు చేయిస్తామని, ప్రభుత్వం ద్వారా లభించని పక్షంలో సొంత విరాళాన్ని అందించేందుకు సిద్దమని పద్మారావు ప్రకటించారు. చిలకలగూడా మెయిన్ రోడ్డు పునర్నిర్మాణం ప్రతిపాదనలు రూపొందించాలని, ఆలయం హక్కుదారులకు ఆర్ధిక సాయాన్ని పెంచాలని ఆదేశించారు. ఆలయం ఛైర్మన్ గుంటి కృష్ణ, కార్యనిర్వహణాధికారి మహేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు సామల హేమ,రాసురి సునీత, యువ నేత తీగుళ్ళ కిశోర్ కుమార్, వివిధ విభాగాల అధికారులు, నాయకులు పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్లు సామల హేమ, రాసురి సునీతలు మాట్లాడుతూ అధికారులు ప్రోటోకాల్ నిబంధనలు ఉల్లంఘిస్తు చట్టాలకు విరుద్దంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ప్రజల ద్వారా ఎన్నికైన స్థానిక శాసనసభ్యుడికి సమాచారం అందించడం లేదని, ఆహ్వాన పత్రికల ముద్రించడంలో కూడా వివక్ష చూపుతున్నారని సామాల హేమ తదితరులు అభ్యంతరం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో తప్పులకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు పాటించాలని పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు.

# రాంనగర్ మాజీ కార్పొరేటర్ రవి చారి అరెస్ట్

అనుమతులు లేకుండా నిర్మించిన భారీ వినాయక మండపం తొలగించిన అధికారులు
హైదరాబాద్, బాగ్ లింగంపల్లి: బాగ్ లింగంపల్లి ప్రధాన రహదారిపై ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా నిర్మించిన భారీ వినాయక మండపాన్ని జీహెచ్ఎంసీ అధికారులు, పోలీసుల బందోబస్తుతో తొలగించారు.
ఈ వినాయక మండపాన్ని రాంనగర్ మాజీ కార్పొరేటర్ రవి చారి ఆధ్వర్యంలో నిర్మించినట్లు అధికారులు తెలిపారు. ప్రధాన రహదారిపై అనుమతులు లేకుండా భారీ మండపం ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగే అవకాశం ఉందని, ప్రజల భద్రత దృష్ట్యా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.
మండపాన్ని తొలగించే సమయంలో అధికారులు, పోలీసుల విధులకు అడ్డుపడిన మాజీ కార్పొరేటర్ రవి చారిని పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. అనంతరం భారీ పోలీసు బందోబస్తు మధ్య మండపాన్ని



పూర్తిగా తొలగించి రహదారిని సాధారణ రాకపోకలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.
ప్రజా రహదారులపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలన్నా సంబంధిత శాఖల నుంచి ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.



## మెదక్‌లో జాతీయ ఎస్సీ-ఎస్టీ హబ్ అవగాహన, ప్రత్యేక వెండర్ డెవలప్‌మెంట్ కార్యక్రమం

**95న్యూస్ మెదక్ /చేగుంట ప్రతినిధి జూలై 30**
మెదక్‌లో గురువారం నేషనల్ ఎస్సీ-ఎస్టీ హబ్ (చీూా), హైదరాబాద్ ఆధ్వర్యంలో, దళిత్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఱ×జజ×) సహకారంతో ఎంట్రప్రెన్యూర్ అవగాహన మరియు ప్రత్యేక వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం వినాయక కన్వెన్షన్ హాల్, మెదక్లో జరిగింది. అతిథుల స్వాగతం, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ చీూాఎూ ఎస్. సురేష్ స్వాగత ప్రసంగం చేశారు. తదుపరి డిక్కీ తెలంగాణ చాప్టర్ అధ్యక్షుడు జె. సీతారాం, డిక్కీ మహిళా విభాగం



జాతీయ అధ్యక్షురాలు అరుణ దాసరి, ఎన్ఎస్ఐసీ (ఙూా ఢ తెలంగాణ) జోనల్ జనరల్ మేనేజర్ వి. సురేష్ బాబు పారిశ్రామిక అవకాశాలు, ప్రభుత్వ పథకాలు, ఎస్సీ--ఎస్టీ పారిశ్రామికవేత్తలకు అందుబాటులో ఉన్న సహాయ కార్యక్రమాలపై వివరించారు.
పారిశ్రామిక రంగంలో ఎస్సీ--ఎస్టీ యువత ముందుకు రావాలని, ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం సాంకేతిక సమావేశంలో ప్రభుత్వ కొనుగోలు విధానాలు, వెండర్ రిజిస్ట్రేషన్, ఆర్థిక సహాయం, వ్యాపార అభివృద్ధికి సంబంధించిన అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్ , దళిత సంఘ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

**● మున్సిపల్ ఛైర్ పర్సన్ కే.రజిత వెంకటేష్**

**95 న్యూస్ పరిగి**



పరిగి పట్టణము లో ఆదివారం సోమవారం జరుపుకునే బోనాల పండుగను పరిగి ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ కె. రజిత వెంకటేష్ సూచించారు. ఆషాడమాసం లో నిర్వహించే బోనాల పండుగ పరిగిలో ఆగస్టు 2వ తేదీన మైసమ్మ తల్లి బోనాలు,ఆగస్టు 3వ తేదీన పోచమ్మ తల్లి బోనాలు నిర్వహించడం జరుగుతుంది. పరిగి ప్రజలందరూ బోనాల ఉత్సవాల్లో పాల్గొనవలసిందిగా కోరారు. బోనాలు ఉత్సవాల్లో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను దేవాలయాల వద్ద కల్పించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించడం జరిగింది.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తత



**95న్యూస్ చేగుంట ప్రతినిధి జూలై 30**
సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి బుధవారం జైత్రం తండా వాసులకు వివరించారు. సర్పంచ్ సుభాష్ నాయక్ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది తండాలోని ఇంటింటికి తిరిగి పారిశుద్ధ్య నిర్వహణ గురించి వివరించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమల వ్యాప్తి లేకుండా చెత్త చెదారం ఇంటి చుట్టూ ఉంచకూడదని వివరించారు. వాన కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నివారణ కోసం నిత్యం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాధా. ఆరోగ్య సిబ్బంది పద్మ, ప్రమీలతో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## హరితహారం లో భాగంగా మొక్కలు పంపిణీ

**95 న్యూస్ పరిగి**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా పరిగి మండలం రాపోలు గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కల పంపిణీ జరిగింది. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సిహెచ్ శ్రీశైలం, రాపోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గట్టు వెంకటేష్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనంతయ్య, ఇబ్రహీం, నర్సింహులు,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక తనిఖీ నిర్వహించిన పరిగి ఎస్‌డీపీ ఎన్.శ్రీనివాస్




**95 న్యూస్ కుల్కచర్ల**
కుల్కచర్ల పోలీస్ స్టేషన్‌లో 2026 సంవత్సరానికి సంబంధించిన వార్షిక తనిఖీ నీ పరిగి సబ్ డివిజన్ ఎస్‌డీపీఓ ఎన్.శ్రీనివాస్ నిర్వహించారు. కుల్కచర్ల పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించి ఘన స్వాగతం పలికారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణ, రిసెప్షన్, ఎస్‌హెచ్‌ఓ కార్యాలయం, రికార్డ్స్ రూమ్, రైటర్స్ రూమ్, సెక్షన్ ఇన్‌చార్జ్ గదులు, లాకప్‌లు, ముద్దాయి స్వాధీనం చేసిన ఆస్తుల గది నిరుపయోగంగా ఉన్న ఆస్తులు, ఆయుధాగారం, స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, డిజిటల్ రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, శాంతిభద్రతల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.
అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. ప్రతి పిటిషన్, కేసును చట్టబద్ధంగా, సమయపాలనతో విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తనిఖీలో పరిగి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కొండల్ రెడ్డి, రమేష్ కుమార్ కుల్కచర్ల పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మల్కాజిగిరి అయ్యన్ నగర్‌లో వైభవంగా శాకాంబరీ అలంకరణ

**● భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు**

**మల్కాజిగిరి జులై 30 ( 95 న్యూస్ )**







మల్కాజిగిరి అయ్యన్ నగర్‌లోని శ్రీ దుర్గమ్మ ఆలయంలో సాయంత్రం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. నళిని మనోహరం కిట్టి పార్టీ ఆధ్వర్యంలో అమ్మవారికి వివిధ రకాల కూరగాయలతో వైభవంగా శాకాంబరీ అలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఒడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భవాని దంపతులు భక్తులకు ఘనంగా ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం ఎంతో భక్తి, ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా సాగిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమాన్ని రాజేశ్వరి, సత్యలక్ష్మి, జయ, శ్యామల తదితరులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.

## మల్కాజ్‌గిరిలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో స్టిక్కర్ల పంపిణీ

**మల్కాజ్‌గిరి జులై 30 ( 95 న్యూస్ )**



రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మల్కాజ్‌గిరి యూత్ వింగ్ ఆధ్వర్యంలో గురువారం సఫిల్‌గూడ లేక్ పార్క్ వద్ద ప్రత్యేక స్టిక్కర్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో భాగంగా అక్కడకు వచ్చిన ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలకు గణేష్ ఉత్సవ సమితి ప్రత్యేక స్టిక్కర్లను అంటించి పంపిణీ చేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి హిందూ కుటుంబం భాగస్వామ్యం కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ... రాజకీయాలు, వ్యక్తిగత విభేదాలు పక్కనపెట్టి హిందూత్వ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఏకతాటిపైకి రావాలని కోరారు. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో యువత చురుకుగా పాల్గొని సమాజ ఐక్యతకు తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉడుత నవీన్ (సెంట్రల్ కమిటీ మెంబర్), రుత్విక్ (అసెంబ్లీ కన్వీనర్), ఆనంద్, సాయిబాబా, నవీన్ గౌడ్, శివ, చందు, మహేష్, సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులకు, ఈ కేవైసీకి, ఇంకా గడువు ఒక్కరోజే

- నకిలీ కార్డుల ఏరివేతే లక్ష్యం,
- కేవైసీ చేయించకుంటే రేషన్ బియ్యం బంద్.
- కేవైసీ పొడిగింపు కోరుకున్న ప్రజలు





**95న్యూస్ చేగుంట ప్రతినిధి జూలై 30**
అర్హులైన పేదలకు మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలు
చేరాలని ఉద్దేశంతో బోగస్ రేషన్ కార్డుల ఏరివేతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం, ఈ కేవైసీ విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది, రేషన్ కార్డును ఆధార్ కార్డుతో అనుసంధానించడం ద్వారా మరణించిన వారి పేర్లను తొలగించి అనర్హులను ఏరీ వేయడానికి ఈ ప్రక్రియ ఎంతో దోహదపడుతుంది, దీనికి అనుకూలంగా జులై 31,07,2026 నాటికి గడువు ముగేయనుంది,
కేవైసి ప్రక్రియ చివరి తేదీ, ఈ నెల 31 తో, ముగేయడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు, ఇప్పుడిప్పుడే వర్షాలు ప్రారంభం కావడంతో ప్రజలు వ్యవసాయ పనుల్లో నిగ్నమయారు, ఈ ప్రక్రియను మరో 15 రోజులు పొడిగించి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని, రైతగం కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది, ఎందుకంటే నెట్వర్క్ పనిచేయకపోవడంతో అటు అధికారులు కూడా ఏమి చేయలేక పోతున్నారు, ప్రజలు మాట్లాడుతూ పేదలకు న్యాయం జరగాలంటే కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా మరో 15 రోజులు గడువును పొడిగించి ప్రజలకు సంక్షేమ పథకాలు నిధులు చేరాలంటే గడువును పొడిగించినప్పుడే పేద నీరు పేదలకు, సంక్షేమ పథకాలు అందుతాయని, వారు తెలుపుతూ కేంద్ర ప్రభుత్వాన్ని గడువును పొడిగించాలని వారు కోరారు,

# హమ్మయ్య వచ్చేసాయి బాబోయ్

- క్షుద్ర పూజలు పేరుతో పైసా వసూల్
- పోలీసుల సహకారంతో పైసా కోలుకోలుపు
- దబాయించాడు... దరిచేర లేకపోయాడు...!
- క్షుద్ర పూజలు చేస్తానంటూ పరోక్షంగా బెదిరింపులు
- వికృతి షష్ఠులకు పాల్పడితే ఎన్కౌంటర్ అంటున్న పోలీస్ శాఖ
- మధ్యవర్తి పాత్రికేయునిపై మర్యాద పారదర్శకం





**కొత్తగూడెం జూలై 30 95 న్యూస్**
అమాయకపు సామాన్య ప్రజలను ఆసరాగా చూసుకొని క్షుద్ర పూజలు చేసి గాల్లో నిమ్మకాయలు లేపి బెట్టింగ్ వ్యవహారాలకు పాల్పడితే అధిక ధనం వస్తుందని, దానికి కొంత మోతాదులో క్షుద్ర పూజల సామాగ్రి కోసం నగదు ఖర్చు అవుతుందని నమ్మబలికించి, అధిక మొత్తదులో నగదు వసూలు చేసిన అగాంతకుడి గాధ దమ్మపేట మండలం లోని స్థానిక ఠాణాలో సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో విషాద సంఘటన వెలుగులోకి వచ్చింది, గతంలో తను చేసిన అత్యాధునిక పరిణామాలని పరిగణంలోకి తీసుకొని మండలంలోని యువకుడు ఎలాంటి భయము బెరుకు లేకుండా నేరుగా సబ్ ఇన్స్పెక్టర్కు ఫిర్యాదు చేయడంతో, అధికారి క్షుణ్ణంగా పరిశీలించి, జరిగిన అన్యాయంపై తక్షణమే స్పందించి లావాదేవీలకు మోసపడిన మాజీ సర్పంచ్ను పరిగణంలోకి తీసుకున్నారు,
ఇలాంటి అనగారి కథ అధిక రుసుము ఆశలు చూపించే అభాగ్యులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అదనపు ఎస్సై కి ప్రత్యేక బాధ్యతలు కేటాయించారు,
సింహాల గర్జించే వ్యక్తిత్వం ఉన్నప్పటికీ బాధ్యతల అవకాశం కోసం ఎదురుచూస్తున్న అదనపు ఎస్సై బాలస్వామి సమస్యను చిటికలో పసిగట్టారు,
అదనపు ఎస్సై బాలస్వామి ఆదేశాల మేరకు నిమ్మకాయల మాంత్రికుడు, గతంలో నకిలీ పాస్ పుస్తకాల సృష్టికర్త కి పోలీస్ సిబ్బంది అనేకసార్లు తన జవాబీ దారి తనం కోసం ఎదురుచూస్తుండగా హాజరైన దాఖలాలు కనుమరుగైపోయాయి, పోలీస్ శాఖ వ్యవస్థకే చిర్రెక్కించిన ఫోక్సు కేసు నిందితుడు తండ్రి కోసం ఏకంగా దమ్మపేట పోలీస్ వ్యవస్థస్టే రంగంలోకి దిగింది,

### పారిపోయారా ఏమిటి...?

కొమ్ముగూడెం కి చెందిన మాజీ సర్పంచ్ పరిణామాలు చూస్తుంటే ప్రస్తుతం స్థానిక మండలానికి చెందిన యువకుడికి జరిగిన పరిణామంపై పోలీస్ అధికారులు అనేకసార్లు విచారణ కోసం పరిశీలించే కోణంలో నిమ్మకాయల మాంత్రికుడు అందుబాటులో లేకపోవడంతో పారిపోయారా ఏమిటి అంటూ స్థానికులు ఆశ్చర్య భావం వ్యక్తం చేశారు,

### క్షుద్ర పూజలకు పాల్పడితే కఠిన చర్యలే

ఈ సందర్భంగా దమ్మపేట అదనపు ఎస్సై బాలస్వామి మాట్లాడుతూ మూఢనమ్మకాల పేరుతో అమాయకపు ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే పరిణామాలు పాల్పడితే, పోలీస్ శాఖ తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటుందని ఎంతటి వారినైనా ఉపేక్షించే పరిణామాలు మాత్రం దరిచేరనీయమని, వీధినిర్వహణ పట్ల సమకూర్ంచే సందర్భాలలో పూర్తిస్థాయి న్యాయం చేసేందుకు అనుక్షణం పరితపించేది కేవలం పోలీస్ అధికారులు మాత్రమేనని మండల ప్రజలకు సూచనలు ఇచ్చారు,

### యువకుడికి నగదు అందింది

స్థానిక గ్రామస్తులతో అనేకసార్లు తెలియపరిచినప్పటికీ, క్షుద్ర పూజల మాంత్రికుడు బదలాయింపు పరిణామాలనే చూపసాగాడు,
గత పోలీస్ శాఖ బదలాయింపుల అనంతరం దమ్మపేట పోలీస్ స్టేషన్కు సింహంలా అడుగుపెట్టిన రాజేష్ కుమార్ ను చూసి నగదు మోసపోయిన యువకుడికి కొండంత ధైర్యం లభించింది,
ఉక్కుపాదంగా అదే నిబ్బరం చేసుకొని నేరుగా తనకు జరిగిన అన్యాయాన్ని క్షుణ్ణంగా వివరించాడు,
అది గమనించిన మాంత్రికుడు పరిసర ప్రాంతాలకు రాకుండా, మండలానికి చెందిన ఓ ప్రధాన పాత్రికేయుడు సహాయంతో సరేన్డైపోయాడు,
కొంత సమయం ఇస్తే కచ్చితంగా నగదులు చెల్లిస్తానని మళ్లీ ఇలాంటి వాడికి పాల్పడనని పరోక్షంగానే బాధితుడికి, పోలీస్ అధికారులు కి తెలియపరచి అపరిచిత వ్యక్తిల దాగుడుమూతలు ఆడుతూ కొంతకాలం కాలక్షేపం చేసి నకిలీ పాసుపుస్తకాల కేసు వలె మరో కేసు నమోదవుతుందని భయపడి నగదును పోలీస్ స్టేషన్ వద్దకు కూడా రాకుండానే మధ్యవర్తి ద్వారా పంపించిన సంఘటన ప్రస్తుతం వెలుగు చూపింది,

### బాధితులున్నారూ ......!

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగానే కాకుండా, తెలంగాణ రాష్ట్రం, సరిహద్దుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని అమాయకులకు అధిక ధనం ఆశ చూపించి క్షుద్ర పూజలు చేసి గాల్లో నిమ్మకాయలు ఉల్లిపాయలు నిలబెడతానని వాటి ద్వారా బెట్టింగ్ వ్యవహారం కొనసాగిస్తే అధికతనం వస్తుందని కొందరు నుంచి నగదును తీసుకుని కాలక్షేపం చేస్తున్న మాజీ సర్పంచ్, పై ప్రస్తుతం బాధితులు కూడా స్థానిక దమ్మపేట పోలీస్ స్టేషన్ లో పోలీస్ అధికారుల సమక్షంలో జరిగిన సమన్యాయానికి నష్టపోయిన బాధితులు ముందుకు రావడానికి ఒక్కొక్కరుగా సిద్ధమవుతున్నారు,
ఓవైపు తమది కూడా దుర్బుద్ధి అన్న తరుణంలో భయభ్రాంతులకు గురవుతున్న వ్యక్తులు కూడా ఒక్క అడుగు కూడా వెనక్కి వేస్తున్నారు,
ఏది ఏమైనాప్పటికీ ధైర్యం చేసే ముందుకు రాగలిగితే నష్టపోయిన బాధితులకు పోలీస్ అధికారులు ప్రస్తుతం ఓ యువకుడికి చేసిన న్యాయాన్ని కచ్చితంగా ప్రతి ఒక్కరికి న్యాయం చేయగలరని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు,

# ప్రభుత్వ ఆసుపత్రిలో నీటి సమస్యను పరిష్కరించండి

- బిఆర్ఎస్ నాయకుల డిమాండ్



మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో గత కొంతకాలంగా రోగులు మరియు గర్భిణి స్త్రీలు మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాధుడే కరువు అయ్యారని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతులు విమర్శించారు గురువారము బిఆర్ఎస్ పార్టీ బృందం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న నీటి సమస్యపై పరిశీలించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ గతంలో మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆసుపత్రిలో నీటి సమస్య పరిష్కారం కోసము ప్రత్యేకంగా వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు అయితే గత కొంతకాలం క్రితం ఆ యొక్క వాటర్ ప్లాంట్ రిపేర్ కు రావడం జరిగింది కనీసం ఆ వాటర్ ప్లాంట్ ను రిపేరు చేసుకునే పరిస్థితిలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న అధికారులు సైతం పట్టించుకోవడం పట్ల వారు విమర్శించారు గత కొన్ని నెలలుగా ఆసుపత్రిలో మంచినీళు లేక రోగులు నాన్న ఇబ్బందులు పడుతూన వారి గోడును పట్టించుకునే పరిస్థితి లేదని వారు అన్నారు ముఖ్యంగా గర్భిణి స్త్రీలు మరియు బాలింతలు కు కావాల్సిన వేడి నీళు అందుబాటులో లేకపోవడం వలన ఆసుపత్రిలో ముందు ఉన్న ఒక సెంటర్ దగ్గర ప్రతిరోజు తీసుకోని కాలం గడుపుతున్నామని ఆసుపత్రిలో ఉన్న మహిళలు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు వెంటనే ఆ మహిళలకు వేడి నీళ్ల ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశము 6 నెలల కిందట జరిగిందని ఇప్పటివరకు మళ్ళీ సమావేశం జరగలేదని తమదృష్టికి వచ్చిందని వారు తెలిపారు నీటి సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగిందని మా స్థాయిలో ఆది లేదని అక్కడ ఉన్న డాక్టర్లు మరియు సిబ్బంది చెప్పారన్నారు వెంటనే ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని మంత్రి చేపట్టి సమస్యలను పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి పెట్టాలని వారు డిమాండ్ చేశారు రాష్ట్ర మంత్రి ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గ కేంద్రంలోని ఆసుపత్రి పరిస్థితి ఇలా ఉంటే మరుమూల ప్రాంతాలలోని ప్రాథమిక ఆరోగ్య ఆసుపత్రిలో పరిస్థితి ఎలా ఉంటుందో ప్రజలు అర్థం చేసుకోవచ్చని వారు తెలిపారు ఈ ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాలను విస్మరించిందని చెప్పడానికి ఇదే ఒక ఉదాహరణ అని వారు అన్నారు అంతకుముందు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు మరియు సిబ్బందితో మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి టెలిఫోన్ లో మాట్లాడుతూ సమస్య పరిష్కారం కాకపోతే తనే సొంతంగా వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తానని వారు తెలిపారు ఇప్పటికైనా రాష్ట్ర మంత్రి వాకిటీ శ్రీహరి మరియు జిల్లా వైద్యాధికారి ఆసుపత్రి పై ప్రత్యేకమైనటువంటి దృష్టి పెట్టి ఆసుపత్రిలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మొగిలి లఅప్ప శివారెడ్డి అభిరామ్ గౌడ్ అమ్రేష్ ఉప్పరి రఘు ఎలిగండ్ల బాలప్పమారెప్ప మహిమదు నర్సింలు నాయుడు కెఆంజనేయులు అశోక్ కుమార్ యాదవ్ నేతాజీ రెడ్డి ఆంజనేయ రెడ్డి తిరుమలాపూర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# మక్తల్ పట్టణంలో విద్యుత్ పనులకు సంబంధించిన కాంట్రాక్టర్ నాసిరకం, నిర్లక్ష్యమైన పనితీరుపై వెంటనే చర్యలు తీసుకోవాలి!



మక్తల్ పట్టణంలో విద్యుత్ పనుల కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా చేస్తున్న పనుల వల్ల ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు, ప్రమాదాలు ఎదుర్కొంటున్నారు. రైతులు అగ్రికల్చర్ డీడీలు కట్టి నెలలు గడుస్తున్నా ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ స్తంభాలు అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం కొనసాగుతోంది.
ప్రస్తుతం మక్తల్ పట్టణంలో ఈ కాంట్రాక్టర్ చేసిన మూడు ట్రాన్స్‌ఫార్మర్ కట్టల పరిస్థితి తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.
బసవేశ్వర కాలనీ: కొత్తగా నిర్మించిన ట్రాన్స్‌ఫార్మర్ కట్ట నెల, రెండు నెలలు కూడా కాకముందే పూర్తిగా కూలిపోయి ట్రాన్స్‌ఫార్మర్ నేలకూలింది. దీంతో షార్ట్ సర్క్యూట్ జరిగి కాలనీలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.
నూతన ప్రభుత్వ ఆసుపత్రి సమీపం: కొత్తగా నిర్మించిన ట్రాన్స్‌ఫార్మర్ కట్టకు ఇప్పటికే పగుళ్లు కనిపిస్తున్నాయి. మరో ఒకటి, రెండు వానలు పడితే కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
వినాయక్ నగర్ -- చక్కెర హనుమప్ప గుడి వెనుక భాగం: కొత్త ట్రాన్స్‌ఫార్మర్ కట్ట నిర్మించినప్పటికీ ఇప్పటికీ కనెక్షన్ ఇవ్వలేదు. కనెక్షన్ ఇవ్వకముందే కట్టకు పగుళ్లు రావడం అత్యంత ఆందోళనకరం. ఇలాంటి పరిస్థితిలో విద్యుత్ సరఫరా ప్రారంభిస్తే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉంది.
ఈ మూడు ప్రాంతాల్లో ఉన్న నాసిరకమైన ట్రాన్స్‌ఫార్మర్ కట్టలను వెంటనే తొలగించి, నాణ్యమైన మెటీరియల్‌తో కొత్త కట్టలను నిర్మించాలని నేను డిమాండ్ చేస్తున్నాను.
అదేవిధంగా, రైతులు అగ్రికల్చర్ డీడీలు కట్టి నెలలు గడుస్తున్నా ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ స్తంభాలు అందించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను.
జిల్లా కలెక్టర్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఈ కాంట్రాక్టర్ చేసిన పనులపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న ప్రస్తుత ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్‌ను వెంటనే తొలగించి, ప్రజలకు నాణ్యమైన పనులు చేసే కొత్త కాంట్రాక్టర్‌ను నియమించాలని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

## సిద్దిపేట జిల్లా బిజెపి కార్మిక విభాగం కన్వీనర్ గా కరణం గణేష్ రవికుమార్ నియామకం



**95న్యూస్ చేగుంట ప్రతినిధి జూలై 30**
భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా కార్మిక విభాగం కన్వీనర్ గా చేగుంట మండల కేంద్రానికి చెందిన కర్ణం గణేష్ రవికుమార్ ను నియమించినట్లు బీజేపీ రాష్ట్ర కార్మిక విభాగం కన్వీనర్ అందే శ్రీనివాస్ తెలిపారు. ఈరోజు బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో అందె శ్రీనివాస్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా గణేష్ రవి కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమం విజయవంతం చేసి జిల్లాలో కార్మిక సమస్యలపై పోరాడి కార్మికులకు న్యాయం చేస్తానని,కార్మిక విభాగంను ప్రతి మండల కేంద్రాలలో పటిష్టం చేసి ప్రతి కార్మికునికి న్యాయం జరిగేలా చూస్తానని ఆయన తెలిపారు
ఈ నియామకానికి సహకరించిన ఎంపీ మాధవనేని రఘునందన్ రావు గారికి, జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు చింతల భూపాల్, ప్రధాన కార్యదర్శి సంతోష్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు ర్యాపాకుల చంద్రశేఖర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## సర్పంచ్ సాయికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వడియారం గ్రామంలో వర్షాల ముందస్తు చర్యలు



**95న్యూస్ చేగుంట ప్రతినిధి జూలై 30**
చేగుంట మండలం వడియారం గ్రామంలో భారీ వర్షాల నేపథ్యంలో పూరి గుడిసెలు కూలిపోయే స్థితిలో ఉన్న పెంకుటిళ్లలో నివసిస్తున్న ప్రజలను సర్పంచ్ అంకన్నగారి సాయికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అధికారులు ముందస్తుగా అప్రమత్తం చేశారు.
ప్రజల భద్రత దృష్ట్యా ఎమర్జెన్సీ నివాసం కోసం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల లో గదులను ఏర్పాటు చేశారు.
ఎవరికైనా ఎమర్జెన్సీ ఉంటే వెంటనే గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులకు సమాచారం ఇవ్వాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
ప్రజలు అప్రమత్తంగా ఉండి అధికారులు ఇచ్చే సూచనలు పాటించాలని కోరారు.

## అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి భారీ విరాళం

### సేవా రత్న డా" వెన్న ఈశ్వరప్ప

**95 న్యూస్ కుల్కచర్ల**



కుల్కచర్ల మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు, సేవా రత్న పురస్కార గ్రహీత డా" వెన్న ఈశ్వరప్ప, వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద రావు తో కలిసి దర్శించుకుని నిర్మాణ పనులను పరిశీలించారు. ఆలయ నిర్మాణం పూర్తి కావడంతో త్వరలోనే శాస్త్రోక్తంగా జరగనున్న విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి తమ వంతు సహకారంగా రూ" 1,00,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని కుల్కచర్ల గ్రామ సర్పంచ్ వార్వాల అంజిలయ్య కి, మాజీ సర్పంచ్ సౌమ్య వెంకట్రామిరెడ్డి కి ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.దేవుని సేవలో భాగస్వామ్యులవ్వడం అదృష్టంగా భావించి ఈ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత వైభవంగా జరగాలని డా"ఈశ్వరప్ప ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మహిపాల్, సురేందర్ గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ విజయ్, మండల ప్రధాన కార్యదర్శి టి.వెంకటేష్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు చలివేంద్రం మహేశ్వర్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు కాట్రావత్ మహేష్, బిజెపి నాయకులు ప్రవీణ్ కుమార్, భీమయ్య, చందు, అశోక్, శ్రీకాంత్, చంద్రకాంత్, మల్లేష్, కర్ణమయ్య బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు వెళ్ళరాదు

### పరిగి మున్సిపల్ వైస్ చైర్మన్ హనుమంతు కమల్

**95 న్యూస్ పరిగి**



భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిగి మున్సిపల్ వైస్ చైర్మన్ హనుమంతు కమల్ సూచించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో భారీ వర్షాలతో పాటు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణే అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.భారీ వర్షాల నేపథ్యంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండండి వరద నీరున్న ప్రాంతాలకు వెళ్లొద్దు విద్యుత్ తీగలు చెట్టు లోతట్టు ప్రాంతాలకు దూరంగా ఉండండి అని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు వెళ్ళరాదని సూచించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలి జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

ప్రాణ,ఆస్తి నష్టం జరుగకుండా సహాయక చర్యలు చేపట్టాలి
పునరావాస కేంద్రాలను అన్ని మౌలిక వసతులతో సిద్ధంగా ఉంచాలి
రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ వ్యవస్థలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి
తహసీల్దార్లు, ఎంపీడీఓలతో జిల్లా కలెక్టర్ జూమ్ సమావేశం




జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ జూమ్ సమావేశం నిర్వహించి వర్షాల పరిస్థితి పై సమీక్షించారు.

### ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొనసాగించాలని, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వేగవంతంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.
ముఖ్యంగా గోదావరి పరీవాహక మండలాల్లో అధికారులు ప్రత్యేక అప్రమత్తతతో వ్యవహరించాలని, గోదావరి నీటిమట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ముంపునకు గురయ్యే గ్రామాలు, కాలనీలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అవసరమైతే ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టాలని తెలిపారు.
తహసీల్దార్లు, ఎంపీడీఓలు తమ పరిధిలోని పునరావాస కేంద్రాలను తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, ఆహారం, వైద్య సదుపాయాలు తదితర అన్ని మౌలిక వసతులతో సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రజలను తరలించాల్సిన పరిస్థితి ఏర్పడితే వారికి భోజనం, తాగునీరు, అవసరమైన సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
మున్సిపల్ కమిషనర్లు పట్టణ ప్రాంతాల్లో డ్రైనేజీలు, నాలాలు ఎక్కడా బ్లాక్ కాకుండా వెంటనే శుభ్రపరచాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. రోడ్లపై చెట్లు విరిగి పడితే వెంటనే తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని, లోతట్టు ప్రాంతాల్లో నీటిముంపు సమస్యలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.
విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, దెబ్బతిన్న విద్యుత్ లైన్లను పరిశీలించి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పాత భవనాలు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.




అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు డ్రింకింగ్ వాటర్ బృందాలు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌లు, యంత్ర సామగ్రిని సిద్ధంగా ఉంచాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో 24 గంటలు పనిచేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొనారు.
అధికారులు, సిబ్బంది తమ ప్రధాన కార్యాలయాల్లోనే అందుబాటులో ఉండాలని, ముందస్తు అనుమతి లేకుండా ప్రధాన కార్యాలయాలను విడిచి వెళ్లరాదని స్పష్టం చేశారు. ఎక్కడైనా వర్షాల కారణంగా ప్రమాదాలు, నీటి ముంపు, ఆస్తి నష్టం లేదా ప్రజల నుంచి ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని, తీసుకున్న చర్యలను జిల్లా కంట్రోల్ రూమ్‌కు వెంటనే తెలియజేయాలని ఆదేశించారు.
ఈ సమావేశం లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి.రాజ గౌడ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్.లత, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో వెంటనే స్పందించేందుకు మూడు ప్రత్యేక రెస్క్యూ బృందాలు సిద్ధం: జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణకు జగిత్యాల జిల్లా పోలీసులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉన్నారని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ తెలిపారు. వాగులు, వంతెనలు, లోతట్టు ప్రాంతాలు, ప్రధాన రహదారుల వద్ద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.
ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ జిల్లా అధికారులతో కలిసి వరద ప్రభావిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. భారీ వర్షాల కారణంగా ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే స్పందించేందుకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ పొందిన మూడు రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఈ బృందాలకు లైఫ్ జాకెట్లు, తాళ్లు, రెస్క్యూ కిట్లు, ఇతర ప్రత్యేక భద్రతా పరికరాలు అందుబాటులో ఉంచామని, వరద ముంపు ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం,



ప్రమాదంలో చిక్కుకున్న వారిని వెంటనే రక్షించడం వంటి చర్యలకు వీటిని వినియోగిస్తామని తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లకు వర్షాల నేపథ్యంలో ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. గ్రామాలు, పట్టణాల్లో రెవెన్యూ, మున్సిపల్, అగ్నిమాపక, విపత్తు నిర్వహణ శాఖలతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు పోలీసు బృందాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. అవసరమైతే పడవలు,



ఇతర రక్షణ పరికరాలతో సహాయక చర్యలను మరింత వేగవంతం చేస్తామని వెల్లడించారు. ప్రజలు వాతావరణ హెచ్చరికలను తప్పనిసరిగా గమనించాలని, అధికారుల సూచనలను పాటించాలని, అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని, వాగులు, వంకలు, వరద నీటిని దాటే ప్రయత్నం చేయవద్దని కోరారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్-100కు సమాచారం అందించాలని సూచించారు.

# ఉజ్వల భవిష్యత్తు కోసం యువత అడుగులు వేయాలి

**•సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న జాబ్ డ్రైవ్ ఇంటర్వ్యూ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఢ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిరుద్యోగ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, నైపుణ్యాలను పెంపొందించుకుని ప్రతి ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యువతకు ఉపాధి కల్పించడం,



వారి భవిష్యత్తును తీర్చిదిద్దడం లక్ష్యంగా ఇలాంటి జాబ్ డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. యువతకు ఉద్యోగం కుటుంబానికి భరోసా సమాజానికి అభివృద్ధి" అనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ ఇంటర్వ్యూ కు కల్వకుర్తి మండలం నుండి 07 మంది , ఆమనగల్ మండలం నుండి 4 మంది, తలకొండపల్లి మండలం నుండి 5 మంది , కడ్తాల్ మండలం నుండి 5 మంది నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 21 మంది నిరుద్యోగ యువత ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు మరియు ఐక్యత పౌండేషన్ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

# కీసర గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ..

కీసర గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా పర్యటించడం జరిగింది. అక్కడ ఓటరు వివరాలను పరిశీలిస్తూ, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ కీసర డివిజన్ 1 అధ్యక్షులు స్వప్న విజయ్ రెడ్డి,మైనారిటీ ప్రెసిడెంట్ ఖాజా మొయినుద్దీన్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్వర్ పాషా ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు కావాలని, అలాగే వివరాలలో ఏవైనా మార్పులు లేదా సవరణలు ఉంటే వాటిని వెంటనే నమోదు చేయించుకోవాలని ప్రజలను కోరుతూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థుల నుంచి మంచి స్పందన లభించింది.



# మున్సిపల్ కార్మికులకు రెయిన్‌కోట్లు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి సమిండ్ల వాణి శ్రీనివాస్ పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్‌కోట్లు పంపిణీ చేశారు.





ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, వర్షం, ఎండ అనే తేడా లేకుండా ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించడంలో మున్సిపల్ కార్మికులు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. వర్షాకాలంలో విధులు నిర్వహించే కార్మికులు తమ ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రెయిన్‌కోట్లు తప్పనిసరిగా ధరించి విధులు నిర్వహించాలని సూచించారు.
పట్టణంలో ఎక్కడైనా వర్షపు నీరు నిల్వ ఉన్నా, డ్రైనేజీల్లో ఆటంకాలు ఏర్పడినా, చెట్లు విరిగి పడినా వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించేలా మున్సిపల్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, కౌన్సిలర్లు పిట్ట ధర్మరాజు, కూతురు శేఖర్, ఏ.ఈ. అశోక్ రాజ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజేష్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్తో పాటు సంబంధిత అధికారులు, మున్సిపల్ సిబ్బంది మరియు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# మేడిగడ్డ తాండ ఘనంగా వనమహోత్సవం



మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ శ్రీమతి రాజేశ్వరి మల్లేష్, ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్, ఎంపీఓ శ్రీధర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి ప్రశాంతి. కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి, పచ్చదనాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సీతారాం, మల్లేష్, ప్రేమలత, తావుర్య, జయందర్, కవిత, మణిపాల్, సీతి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో గురువులకు ఘన సన్మానం



గురు పౌర్ణమి (వ్యాస పౌర్ణమి) సందర్భంగా బుధవారం రాత్రి హనుమకొండ రాగన్న దర్వాజాలోని బ్రాహ్మణ భవన్‌లో గురుదేవోభవ బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో గురు వందన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ, ప్రధాన కార్యదర్శి గుడిమెల్ల శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో ఏడుగురు గురువులను పట్టు శాలువాలు, పట్టు వస్త్రాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో ముగ్గురు ఉపాధ్యాయులు, ముగ్గురు జ్యోతిష్య పండితులు, ఒకరు ఆగమ పండితుడు ఉన్నారు. సన్మానితులుగా తపాల వెంకటాద్రి స్వామి, కొండపాక రవికుమార్, వజ్జుల ప్రసాద్ శర్మ, వెగ్గలం సంతోష్, జి. మాధవాచార్యులు, మునిగేటి రమేష్, పి. భార్గవాచార్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుడిమెల్ల శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ, సనాతన ధర్మానికి వేదాలే పునాది అని పేర్కొన్నారు. తరతరాలుగా మహర్షులు అందించిన అద్భుత ఆలోచనల సమాహారమే సనాతన ధర్మమని, ధర్మశాస్త్ర గ్రంథాలకు మూలపురుషుడిగా వేదవ్యాస మహర్షిని భారతీయ సంస్కృతి జగద్గురువుగా ఆరాధిస్తోందని చెప్పారు. ఆషాఢ పౌర్ణమిని వ్యాస పౌర్ణమిగా, గురు పౌర్ణమిగా జరుపుకోవడం భారతీయ సంస్కృతిలో విశిష్ట సంప్రదాయమని, ఈ రోజున గురువులకు చేసే సన్మానం వ్యాస మహర్షికే అంకితమవుతుందని వివరించారు. గురుపూజ అనేది ఒక వ్యక్తికి మాత్రమే కాదు, గురు పరంపరకు చేసే ఆధ్యాత్మిక అర్చన అని పేర్కొన్నారు. గురువు అంటే కేవలం పాఠాలు చెప్పే ఉపాధ్యాయుడు మాత్రమే కాదు. శిష్యునిలోని అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానజ్యోతిని వెలిగించేవాడే నిజమైన గురువు. మనలోని ఆధ్యాత్మిక చైతన్యాన్ని మేల్కొలిపే వారిని గురువుగా భావించి ఆరాధించడం భారతీయ సంప్రదాయం. ఆధ్యాత్మిక శాస్త్రాలలో పాండిత్యంతో పాటు శిష్యులను సన్మార్గంలో నడిపించే సమర్థత గురువుకు ఉండాలి" అని శ్రీనివాసాచార్యులు అన్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు, వేద పండితులు, ఆధ్యాత్మికవేత్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గురువులను ఘనంగా సత్కరించారు.

# కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన హెర్నియా శస్త్రచికిత్స విజయవంతం

ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన పెద్ద ఇంగ్వినో-స్క్రోటల్ హెర్నియాతో బాధపడుతున్న 32 ఏళ్ల శ్రీరామ్ రెడ్డికి వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు.
జనరల్ సర్జన్ డాక్టర్ యశోద ఆధ్వర్యంలో, మత్తు వైద్యులు డాక్టర్ హరీష్, డాక్టర్ మాధురి, ఓటీ అసిస్టెంట్ శ్రీను గౌడ్ సహకారంతో ఈ క్లిష్టమైన ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. శస్త్రచికిత్సను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం సమక్షంలో నిర్వహించారు.
రోగి ప్రస్తుతం ఆరోగ్యంగా కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఇలాంటి క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించడం పట్ల రోగి కుటుంబ సభ్యులు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ నిపుణులైన వైద్యులతో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని వైద్యులు పేర్కొన్నారు.



# కడ్తాల్ తహసీల్దార్ కార్యాలయంలో పైరవీకారుల హవా..? చర్యలు తీసుకోవాలని ఆర్టీఐ కార్యకర్త శ్రీకాంత్ గుప్తా డిమాండ్





కడ్తాల్ తహసీల్దార్ కార్యాలయంలో అనధికార వ్యక్తులు (పైరవీకారులు) ప్రభుత్వ సేవల నిర్వహణలో జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణల నేపథ్యంలో సమగ్ర విచారణ చేపట్టాలని ఆర్టీఐ కార్యకర్త శ్రీకాంత్ గుప్తా ప్రభుత్వాన్ని కోరారు.
ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు సేవలు సంబంధిత అధికారులు, ఉద్యోగులు మాత్రమే అందించాలనీ, అనధికార వ్యక్తుల ప్రమేయం పారదర్శక పాలనకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు చట్టబద్ధంగా, వివక్ష లేకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
ఈ అంశంపై సంబంధిత అధికారులు విచారణ నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరించినట్లు తేలితే తెలంగాణ సివిల్ సర్వీసెస్ ప్రవర్తనా నియమాలు, అవినీతి నిరోధక చట్టం మరియు ఇతర వర్తించే చట్టాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని శ్రీకాంత్ గుప్తా డిమాండ్ చేశారు.
ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజలకు సమాన సేవలందించే విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆయన కోరారు.

# కామ్రేడ్ బొజ్జ రఘుమారెడ్డి మృతి బాధాకరం :-తూం బుచ్చిరెడ్డి

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం బ్రాహ్మణపల్లి గ్రామ సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ బొజ్జ రఘుమా రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం రఘుమారెడ్డి పార్థివ దేహం పై బుచ్చిరెడ్డితో పాటు పార్టీ శ్రేణులు సిపిఐ జెండా కప్పి నివాళు లర్పించారు. బుచ్చిరెడ్డి మాట్లాడుతూ రఘుమా రెడ్డి పార్టీ కార్యకలాపాల్లో చురుకైన పాత్ర పోషించారు. ఆయన మరణించడం బాధాకరమని అన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సిపిఐ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం



అధ్యక్షులు ఎండీ మైనోద్దీన్,పార్టీ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్‌పి ప్రవీణ్ కుమార్ భద్రత తగ్గింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి: రంగారెడ్డి జిల్లా ఎంఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కంద పెద్ద నర్సింహా

ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం నిరంతరం పనిచేస్తున్న ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ (ఆర్ఎస్‌పి) ప్రభుత్వం కల్పించిన గన్‌మెన్‌లు, బుల్లెట్‌ప్రూఫ్ వాహనాన్ని తొలగించే నిర్ణయాన్ని రంగారెడ్డి జిల్లా ఎంఆర్‌పిఎస్ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఎంఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నర్సింహ మాట్లాడుతూ, ప్రజా నాయకుల భద్రతకు సంబంధించిన నిర్ణయాలు రాజకీయ పరమైన అంశాల ఆధారంగా కాకుండా, సంబంధిత భద్రతా సంస్థలు నిర్వహించే ముప్పు అంచనా (ముప్పు అంచనా), చట్టపరమైన నిబంధనలు, భద్రతా ప్రమాణాల ఆధారంగా తీసుకోవాలని అన్నారు. ప్రజా జీవితంలో కీలక పాత్ర పోషిస్తున్న నాయకుడి భద్రతను తగ్గించడం సరైన నిర్ణయం కాదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించి, సంబంధిత అధికార సంస్థల నివేదికల ఆధారంగా ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ కి తగిన భద్రతా ఏర్పాట్లను కొనసాగించాలని రంగారెడ్డి జిల్లా ఎంఆర్‌పిఎస్ డిమాండ్ చేసింది.



# ప్రమాద ప్రాంతాలలో ప్రజల రాకపోకలను నియంత్రించాలి,

**●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య,**



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, నదులు, కల్వర్టులు ఇతర ప్రమాద ప్రాంతాల వద్దకు ప్రజలు రాకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల గ్రామపంచాయతీ పరిధిలోని వాగు ప్రవాహాన్ని, శిథిలావస్థలో ఉన్న మండల ప్రాథమికోన్నత పాఠశాలను అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ప్రస్తుతం మంచిర్యాల జిల్లాలో నెలకొన్న వర్ష పరిస్థితుల దృష్ట్యా ప్రజా సంక్షేమ, రక్షణ చర్యలు పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. వాగు ప్రవాహం ఎక్కువగా ఉన్న సమయంలో ప్రజలు, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, వాగు ఉధృతి పెరిగిన సందర్భంలో ప్రజలు ఎత్తి పరిస్థితులలోనూ వాగును దాటకుండా అవసరమైన ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జాగ్రత్త చర్యలలో భాగంగా బారికేడ్లు ఏర్పాటు చేయాలని, వాగు వద్ద ప్రమాదకర పరిస్థితులు ఏర్పడకుండా పంచాయతీ, పోలీస్ సిబ్బంది సమన్వయంతో నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. గ్రామంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల భవనం ప్రస్తుత స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, విద్యార్థుల భద్రతకు సంబంధించిన అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. శిథిలావస్థలో ఉన్న భవనాల విషయంలో ఎలాంటి ప్రమాదం జరగకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పాఠశాల భవనం పరిస్థితిపై సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ అత్యవసరం అయితేనే బయటకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.సత్యనారాయణ, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు, సి.ఐ. నవీన్ కుమార్, ఎస్.ఐ. భూమేష్, పంచాయతీ కార్యదర్శి టి.శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు నెలలో 3 నెలల సన్నబియ్యం పంపిణీ,

**● మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**



జిల్లాలోని రేషన్ కార్డుదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్--2026 నెలలకు సంబంధించిన 3 నెలల సన్నబియ్యం ఒకేసారి పంపిణీ చేయడం జరుగుతుందని మంచిర్యాల, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల జిల్లాలో అక్కడక్కడా సర్వర్ సంబంధిత సాంకేతిక సమస్యలు తలెత్తినప్పటికీ, ఈ-పాస్ ఇంజనీర్లు వాటిని వెంటనే పరిష్కరించి పంపిణీ ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారని, జిల్లాలో సన్నబియ్యం నిల్వలు తగినంతగా అందుబాటులో ఉన్నందున ప్రతి అర్హులైన రేషన్ కార్డుదారునికి సన్నబియ్యం తప్పనిసరిగా అందించడం జరుగుతుందని తెలిపారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ఆగస్టు 31వ తేదీ వరకు కొనసాగుతుందని, రేషన్ కార్డుదారులు తొందరపడకుండా, తమకు అనుకూలమైన సమయంలో సంబంధిత రేషన్ దుకాణానికి వెళ్లి సన్నబియ్యాన్ని తీసుకోవచ్చని తెలిపారు. పంపిణీ కార్యక్రమాన్ని మండల స్థాయిలో సంబంధిత మండల తహసీల్దార్లు, జిల్లా స్థాయిలో జిల్లా పౌర సరఫరాల అధికారి నిరంతరం పర్యవేక్షిస్తారని, జిల్లాలో ప్రస్తుతం 2 లక్షల 57 వేల 251 రేషన్ కార్డులు ఉన్నాయని, అర్హులైన ప్రతి కార్డుదారునికి 3 నెలల సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని రేషన్ దుకాణాల డీలర్లు, రేషన్ కార్డుదారులు అక్రమంగా పక్కదారి మళ్లించి విక్రయించినట్లయితే తెలంగాణ ప్రజా పంపిణీ వ్యవస్థ (నియంత్రణ) ఆర్డర్--2016లోని సెక్షన్ 17(డి) ప్రకారం సంబంధిత రేషన్ డీలర్ లైసెన్స్ రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసు నమోదు చేయబడుతుందని, రేషన్ కార్డుదారులు రేషన్ బియ్యాన్ని విక్రయించినట్లయితే వారి రేషన్ కార్డు రద్దు చేయడంతో పాటు వారి మీద క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని తెలిపారు.

# డిండి ఏఐవైఎఫ్ మహాసభను విజయవంతం చేయాలి:- ఎనమల నవీన్

**●-కందుకూరు గ్రామ ఏఐవైఎఫ్ నూతన కమిటీ ఎన్నిక**



నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని కందుకూరు గ్రామంలో గురువారం (ఏఐవైఎఫ్) అఖిల భారత యువజన సమాఖ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ యువత పోరాటాల దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం మతాల మధ్యన చిచ్చు పెడుతూ యువతను రెచ్చగొట్టి అల్లర్లు సృష్టించి,యువత జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. కేంద్రంలో మోదీ అధికారంలోకి వచ్చిన మొదట సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి వెన్ను చూపిన బీజేపీ పార్టీ ఉద్యోగాల గురించి అడుగుతే దేశ ద్రోహం కేసు పెట్టి కటాకటలో వేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి ప్రభుత్వాలను గద్దె దించాలని,యువత పోరాటాలతోనే సాధించగలరన్నారు. శుక్రవారం డిండిలో జరగబోయే ఏఐవైఎఫ్ 15వ మహాసభను విజయవంతం చేయాలని,ప్రతి ఒక్కరు ఏఐవైఎఫ్ లో చేరి సమస్యలపై పోరాటాలకు సిద్ధమవ్వాలని కోరారు. ఈ సమావేశంలో కందుకూరు ఏఐవైఎఫ్ గ్రామశాఖ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కుంభం కొండల్,కార్యదర్శి ఎండీ బాలపీర్,కోశాధికారి దుబ్బ ప్రవీణ్ కుమార్,ఉపాధ్యక్షులు ఎలిమినేటి రమేష్,సహాయ కార్యదర్శి జంతుక ప్రశాంత్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ జమీల్,ఎలిమినేటి రూపస్,ఏషామోని ఈశ్వర్,కూన శంకర్,ఉల్పర అశోక్,ఎలిమినేటి నోవా, కుంభం మహేష్,బర్పటి విష్ణు,ఎలిమినేటి దేవయ్య,పాలే విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుత వర్ష పరిస్థితులలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి,

**●రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద,**





ప్రస్తుతం కురుస్తున్న వర్ష పరిస్థితులలో ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంటి గోడ కూలిన ఘటనలో గాయాలై చికిత్స పొందుతున్న బాధితులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్, ఆర్.ఎం.ఓ. లు భీష్మ, శ్రీధర్, కోటపల్లి మండల తహసిల్దార్ రాఘవేంద్ర లతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద, మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా కోటపల్లి మండలం ఆలుగాం గ్రామానికి చెందిన ఆత్రం మాంతయ్య ఇంటి గోడ కూలి ఇంటిలో ఉన్న ఆత్రం లక్ష్మి తలకు, ఆత్రం అనిల్ చేతికి గాయాలై మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. బాధితులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని, పరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుత వర్ష పరిస్థితులలో ప్రజా సంక్షేమం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు వర్షాల కారణంగా ఏర్పడే పరిస్థితులను ఎదుర్కొనేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని చెన్నూర్, క్యాతనపల్లి, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్లకు తీసుకోవలసిన చర్యలపై ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజా సంరక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గత ఐదేళ్లుగా విజ్ఞప్తులు చేస్తున్నా పట్టించుకునే దిక్కే లేదు. ఇబ్బందుల్లో ప్రజలు.





దివ్య క్షేత్రం భద్రాచలంలో రంగనాయకుల గుట్టపై ఈశ్వరమ్మ గుడినుండి ముదిరాజ్ బజార్ కువెళ్ళేరోడ్డు ప్రారంభంలో కుడివైపున చిన్న సందు తోవీధి ఉంది.

ఈవీధిలో సరైన డ్రైనేజ్ కాలువలేక ఇళ్ల నుండి వచ్చే వాడుకునే నీళ్లు మెయిన్ డ్రైనేజీలో
కలవడం ఇబ్బందిగా ఉన్నది. కాలిబాటగా ఉన్నచిన్న వీధి ప్రారంభంలో ఉన్న డ్రైనేజ్ పై కల్వర్టు లేక ఆ ప్రాంత వాసులకుఇబ్బంది గాఉండేది.

గత ఐదు5 ఏళ్లుగా పైవిషయాలగురించి తెలియజేస్తూ రోడ్డు, కల్వర్టు, డ్రైనేజ్ నిర్మాణం చేయమని భద్రాచలం గ్రామపంచాయతీ వారికి వ్రాతపూర్వకంగా ఎన్ని విజ్ఞప్తులు చేసినా పట్టించుకునే నాధుడు లేక అ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళలో విష సర్పాల ప్రమాదం కూడా లేకపోలేదు.

గతంలో ఒకసారి మహిళ పాము కాటుతో చావు బ్రతుకుల మధ్య10 రోజులు ఆస్పత్రిలో కూడా ఉండటం జరిగింది.

ఈసమస్యగురించి కూడా గ్రామపంచాయతీ వారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఇంత జరిగినా పంచాయతీ వారు పట్టించుకోకపోవడంతోఒకపుణ్యాత్ముడు

సైడ్ డ్రయిన్ పై నా పరాళ్ళు వేయించి కాలువదాటే వీలు కల్పించారు. గ్రామ పంచాయితీ ఎన్నికలు ముగిశాయి కానీ ఈ వీధిని పట్టించుకునే నాధుడు లేక ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామపంచాయతీ వారు వెంటనే స్పందించి ఈ వీధికి డ్రైనేజీ, కల్వర్టు, రోడ్డు సదుపాయం కల్పించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# అత్యవసర పరిస్థితులలో ప్రజలకు అందుబాటులో ఉంటాం,





**●రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద,**

ప్రస్తుతం నెలకొన్న వర్ష పరిస్థితులలో ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యవసర సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మున్సిపల్ పరిధిలోని 19, 7 వార్డులలో నెలకొన్న స్థితులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, బెల్లంపల్లి ఎ.సి.పి. కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద, మాట్లాడుతూ ప్రస్తుతం మంచిర్యాల జిల్లాలో నెలకొన్న వర్ష పరిస్థితులలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సేవలను అందించేందుకు అధికార యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని కొన్ని గ్రామాలకు వరద కారణంగా రవాణా ఇబ్బందులు ఏర్పడే పరిస్థితిని అధిగమించేందుకు రహదారి అనుసంధానం అంశంపై అటవీశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మందమర్రి మున్సిపల్ పరిధిలోని 19వ వార్డు కామాఖ్య అమ్మవారి ఆలయానికి వెళ్లే దారిలో నీటి ప్రవాహాన్ని పరిశీలించడం జరిగిందని, 7వ వార్డులో కూలిన ఇంటి గోడ స్థితిని పరిశీలించడం జరిగిందని తెలిపారు. సంబంధిత ఇంటి యజమానులకు పరిహారం అందించి ఇంటిని నిర్మించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. కోటపల్లి మండలం ఆల్గాం గ్రామంలో కూలిన ఇంటి గోడకు సంబంధించి చర్యలు తీసుకుంటున్నామని, గ్రామాలలో ఏర్పడిన పరిస్థితులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ క్రమంలో అటవీశాఖ అనుమతులకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించినట్లయితే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అంతకుముందు జిల్లా కలెక్టర్ మందమర్రి మున్సిపల్ కార్యాలయాన్ని మున్సిపల్ కమిషనర్, మండల తహసిల్దార్ సతీష్ కుమార్ తో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ, భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఎన్యుమరేషన్ ఫారాలా డిజిటలైజేషన్ త్వరగా పూర్తిచేసే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని, ఇంకా ఫారాలు అందించని వారిని గుర్తించి బూత్ స్థాయి ఏజెంట్ల ద్వారా సేకరించే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు. సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులతో సరిచూసి నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పెండింగ్ పన్ను బకాయిలను త్వరగా వసూలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇరవ్వకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్‌పల్లి వెంకటేశ్వర నగర్‌కు చెందిన 80 ఏళ్ల వృద్ధురాలు శ్రీమతి విరమ్మ రెండు చెవులు వినిపించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నారు తన కుమార్తె సహాయంతో రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని ఆశ్రయించారు. వృద్ధురాలి పరిస్థితిని చూసి చలించిపోయిన రాజేశ్వరరావు అవ్వా. బాధపడకు. నేను నీ కొడుకు లాంటివాడిని అంటూ మనోధైర్యం నింపారు. అనంతరం సంబంధిత వైద్యుల వద్దకు తీసుకెళ్లి అవసరమైన పరీక్షలు చేయించి, వినికిడి సమస్యకు అవసరమైన ధ్వని పరికరాన్ని (హియరింగ్ ఎయిడ్) అందజేశారు.

ధ్వని పరికరం అందుకున్న అనంతరం భావోద్వేగానికి లోనైన విరమ్మ, నా కష్టం తీర్చిన భగవంతుడు నువ్వేనయ్యా అంటూ రాజేశ్వరరావు కి కన్నీటి పర్యంతమై కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, నీకు ఎవరూ లేరని బాధపడకు అవ్వా. నేనున్నాను. ఏ కష్టం వచ్చినా ధైర్యంగా చెప్పు, నీకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను అని భరోసా ఇచ్చారు.

మానవత్వంతో స్పందించి నిస్సహాయ వృద్ధురాలికి వినికిడి పరికరం అందించి ఆమె జీవితంలో వెలుగు నింపిన శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు గారి సేవా భావాన్ని స్థానికులు అభినందించారు.

# విద్యారంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి,

**●జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**



ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఫిన్లాండ్ విదేశీ ఎక్స్‌పోజర్ విజిట్‌కు ఎంపికై విజయవంతంగా పర్యటన పూర్తి చేసుకుని వచ్చిన మంచిర్యాల జిల్లాకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మెమెంటో, శాలువాతో ఘనంగా సన్మానించారని తెలిపారు. జిల్లాలోని జన్నారం మండలం అక్కపెల్లిగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన జాజల శ్రీనివాస్, కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన దాముక కమలాకర్ ఫిన్లాండ్ పర్యటనకు ఎంపికయ్యారని, వారి పాఠశాలలలో వరుసగా 450, 600 మంది విద్యార్థుల నమోదు ఉండటంతో రాష్ట్రంలో అత్యధిక విద్యార్థుల నమోదు కలిగిన పాఠశాలలుగా గుర్తింపు పొందాయని తెలిపారు. ఫిన్లాండ్ పర్యటనలో విద్యార్థి కేంద్రిత బోధన, సృజనాత్మక అభ్యాస పద్ధతులు, తరగతి గది నిర్వహణ తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారని, అక్కడి ఉత్తమ విద్యా విధానాలను స్థానిక అవసరాలకు అనుగుణంగా అమలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మరింత మంది ఉపాధ్యాయులను విదేశీ ఎక్స్‌పోజర్ విజిట్‌లకు పంపడంతో పాటు ప్రభుత్వ వ్యయంతో విదేశాలలో ఉన్నత విద్యాభ్యాసానికి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, అంకితభావంతో పనిచేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# పదవి విరమణ సందర్భంగా డొంకేశ్వర్ తాసిల్దార్ ఆఫీస్ లో ఘనంగా సన్మానం



డొంకేశ్వర్ మండల్ తాసిల్దార్ ఆఫీస్ లో ఈరోజు రామిల్లి భూమన్న సబర్డినేటర్ (అటెండర్) గారి పదవి విరమణ సందర్భంగా డొంకేశ్వర్ తాసిల్దార్ ఆఫీస్ లో ఘనంగా సన్మానం చేసి వీడ్కోలు చెప్పడం జరిగింది. . ఇందులో పాల్గొన్న డొంకేశ్వర్ తహసిల్దార్.+ ప్రసాద్. నవీపేట్ తాసిల్దార్ వెంకటరమణ గారు.. విశ్వకర్మ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు. శ్రీరామ్ మహిపాల్ చారి.. డొంకేశ్వర్ మండల కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు గణేష్ గౌడ్ గారు.. ఆర్ ఐ నితీష్ రెడ్డి గారు.. మరియు తాసిల్దార్ సిబ్బంది పాల్గొన్నారు..

# భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలి,

**●రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు,**





రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జిల్లాల యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి డి.జి.పి. సి.వి.ఆనంద్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, సంబంధిత శాఖల అధికారులతో ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న వర్ష పరిస్థితులు, చేపట్టవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో 24x7 పని చేసే కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్‌డీఆర్ఎఫ్), జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్) బృందాలను ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలోని వరద ప్రభావిత ప్రాంతాలలో మోహరించి పూర్తి అప్రమత్తంగా ఉంచామని తెలిపారు. భారీ వర్షాల కారణంగా సమాచార వ్యవస్థలు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, కూలిపోయే ప్రమాదం ఉన్న పాత భవనాలను గుర్తించి అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. నీటిపారుదల శాఖ అధికారులతో నిరంతర సమన్వయం కొనసాగిస్తూ జలాశయాలు, వాగులు, చెరువుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, రహదారుల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ రాకపోకలకు అంతరాయం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితులకు అనుగుణంగా ర్యాపిడ్ యాక్షన్ ప్లాన్ సిద్ధంగా ఉంచాలని తెలిపారు. పోలీసు శాఖతో కలిసి సంయుక్తంగా క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలని సూచిస్తూ, "జీరో క్యాజువాలిటీస్" లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

రాష్ట్ర డి.జి.పి. మాట్లాడుతూ జిల్లా పోలీసు అధికారులు తప్పనిసరిగా స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ)ను అనుసరించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను మోహరించామని, అవసరమైన చోట ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు కూడా సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జిల్లా స్థాయిలో పోలీసు శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పని చేసి ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించి రక్షణ చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాకు కేటాయించిన ఎన్.డి.ఆర్.ఎఫ్., ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాల సభ్యులను సమన్వయం చేసుకొని ప్రజా రక్షణ చర్యలు చేపడుతామని తెలిపారు. జిల్లాలోని వాగులు, నదులు, కల్వర్టుల వద్ద బందోబస్తు చర్యలు చేపట్టి ప్రజలు అటువైపుగా వెళ్లకుండా నిఘా నిర్వహిస్తున్నామని, లోతట్టు ప్రాంతాలు, శిథిలావస్థ భవనాల ప్రజలను ముందస్తు చర్యలలో భాగంగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఎ.భాస్కర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దోస్త్ ఆన్లైన్ ద్వారా అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం

**●జిల్లా కలెక్టర్ హైమావతి వెల్లడి**



దోస్త్ ఆన్లైన్ ద్వారా గజ్వేల్, సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ ప్రాంతాల నుండి అడ్మిషన్ పొందిన విద్యార్థి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా హాస్టల్ సౌకర్యం కల్పిస్తామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు.

గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల కోసం ఎడ్యుకేషన్ హబ్, మరియు సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల కోసం సఖి కేంద్రం వెనకాల వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ లలో హాస్టల్ సౌకర్యం గూర్చి జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...

దోస్త్ -( డి .ఓ. ఎస్. టి.--డిగ్రీ ఆన్లైన్ సర్వీస్ తెలంగాణ) ద్వారా రాష్ట్రం నలుమూల నుండి సిద్దిపేట, గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ పొందారని చదువుకోడానికి కళాశాలలో అన్ని సదుపాయాలు ఉన్నాయి కానీ నిరుపేద విద్యార్థులు కావున ప్రవేట్ రూమ్ తీసుకుని చదువే స్థోమత లేఖ అడ్మిషన్ తీసుకోక కళాశాల నుండి మార్చుకోకుండా వివిధ ప్రాంతాల నుండి అడ్మిషన్ పొంది ప్రభుత్వం తరపున హాస్టల్ సౌకర్యం కల్పిస్తామని ఏ ఒక్క విద్యార్థి కళాశాల నుండి వెళ్లకుండా విద్యార్థి, విద్యార్థులకు వేరువేరుగా హాస్టల్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. గజ్వేల్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల కోసం ఎడ్యుకేషన్ హబ్ లో ఎడ్యుకేషన్ హబ్ లో వెనకాల కాలిగా ఉన్న భవనాలు సైతం హాస్టల్ కొరకు సిద్ధం చెయ్యాలని, ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ లో కొన్ని గదులను కేటాయించి అందులో విద్యార్థులు ఉండడకోసం బెడ్స్, వాష్ రూమ్, కిచెన్ అన్ని నిర్మించాలని ఈడబ్ల్యూఐడిసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సిద్దిపేట మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల కోసం వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ను కేటాయించం జరుగుతుందని ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే పూర్తి చెయ్యాలని పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులను మరియు కాంట్రాక్టర్ ను ఆదేశించారు.

అంతరం సఖి కేంద్రాన్ని సందర్శించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ చంద్రకళ, గజ్వేల్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అనిత, ఈడబ్ల్యూఐడిసి ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డి డబ్ల్యూ ఓ శారద, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## యం పీ ప్రైమరీ స్కూల్ దెందుకూరు (హెచ్ డబ్ల్యూ) లో ఉచిత అల్పాహార పథకం ప్రారంభించి పరిశీలించిన పీ ఏ సీ యస్ చైర్మన్ కోట వెంకటకృష్ణ గారు మరియు సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు గారు



సీ యం రేవంత్ రెడ్డి గారు మరియు ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క గారి చొరవతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత అల్పాహార పథకాన్ని

యం పీ ప్రైమరీ స్కూల్ దెందుకూరు (హెచ్ డబ్ల్యూ) నందు మధిర మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ద్వారా హరే కృష్ణ చారిటబుల్ ఫౌండేషన్ సహకారంతో,,

పీ ఏ సీ యస్ చైర్మన్ కోట వెంకటకృష్ణ గారు మరియు సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు గారు ఘనంగా ప్రారంభించి విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన ఉచిత అల్పాహారాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా కోట వెంకటకృష్ణ గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థిని ఆరోగ్యంగా ఉండి విద్యలో రాణించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు విద్యాభ్యాసంలో మరింత ఏకాగ్రత పెరిగేలా ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు గారి తో పాటు ప్రధానోపాధ్యాయులు డి. శ్యామలరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయల ప్రసాద్ గ్రామశాఖ వూట్ల రాంబాబు యడ్లపల్లి రమణ కుడారపు ప్రసాద్ పగిడిపల్లి పుల్లారావు వార్డు మెంబర్లు అయిన పగిడిపల్లి కిషోర్ పగిడిపల్లి ఉద్దండు పగిడిపల్లి రత్నకుమారి గద్దల మహాలక్ష్మీ చిన్నారుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా గురు వందన కార్యక్రమ వేడుకలు:






ప్రతిభ జూనియర్ కాలేజ్ నందు గురువందన కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనం

గా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నరసింహులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఆదర్శవంతమైనటువంటి సమాజాన్ని తయారు చేసేందుకు నిరంతరం కృషి చేస్తూ ఉంటారని తెలిపారు. వేద వ్యాసుని జన్మదినమైనటువంటి ఆషాడ పూర్ణిమను గురు పౌర్ణమి గా నిర్వహించుకోవడం జరుగుతున్నది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ నాగేశ్వరావు మాట్లాడుతూ ఆపస్ సంఘం అనేటువంటిది ధర్మం కోసం విలువల కోసం పనిచేస్తున్నదని ఉపాధ్యాయులు ఆ విషయాన్ని గ్రహించి సంఘాన్ని మరింతగా బలపరచాలని కోరారు అదేవిధంగా జిల్లా గౌరవ అధ్యక్షులు పరశురాం మాట్లాడుతూ ఈ గురు పౌర్ణమి అనేటువంటిది వ్యాసుని నుంచి నేటి వరకు గురుశిష్య పరంపర తో జరుగుతూ ఉండదని దీనిని భవిష్యత్తు తరాలకు కొనసాగించాలంటే మనకున్న వాంగ్మయాన్ని నేటి తరం విద్యార్థులకు తెలియజేయాలని పేర్కొన్నారు అలాగే ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ప్రముఖ న్యాయవాది శ్రీ రామాంజనేయులు గారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ శిల్పులని వారు ఎంతో పూజనీయులని వారు అజ్ఞానాన్ని తొలగించి విద్యార్థుల్లో జ్ఞానం అనేటువంటి వెలుగును నింపుతారని గొప్ప గొప్ప వ్యక్తులు సమాజంలో రాణించారంటే వారి వెనుక వారి గురువులే కారణమని ఈ సందర్భంగా ఆయన చాలామందిని ప్రస్తించారు అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు నాగేంద్రబాబుమాట్లాడుతూ విద్యను, మంచి నైతిక విలువలను,జీవిత సత్యాన్ని బోధించి మనలను సరైన మార్గంలో నడిపించే వ్యక్తి గురువు అని భగవంతుడికి మనకు పరిచయం చేసేది గురువే కాబట్టి దైవారాధన తో పాటు గురుపూజకు కూడా మన సాంప్రదాయంలో ఒక భాగమని తెలియజేశారు.

రాష్ట్ర మహిళా కార్యదర్శి మధుమతి గారు మాట్లాడుతూ అజ్ఞానం అనే చీకటిని తొలగించి జ్ఞానం అనే వెలుగును చూపించే గురువుకు కృతజ్ఞతగా చేసే నమస్కారాన్ని లేదా పూజను గురువందనం అంటారు మన భారతీయ సంస్కృతిలో ఒక భాగం అని తెలియజేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాజు నాయక్ గారు మాట్లాడుతూ గురువులే సమాజానికి మార్గ నిర్దేశకులు, అలాంటి వారిని విలువైన ఆస్తిగా కాపాడుకోవడం నేటి సమాజానికి ఎంతో ఆవశ్యకం అని పేర్కొన్నారు. గురు వందనం కార్యక్రమంలో భాగంగా రాయచోటి డివిజన్ లోని వివిధ మండలాలకు చెందిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా మీడియా ఇన్చార్జ్ వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి బాలాజీ, జిల్లా నాయకులు రామాంజనేయులు రెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు

# గుల్లపాడు శివారులో పేకాట స్థావరంపై పోలీసుల దాడి - నలుగురి



ద్వారకా తిరుమల మండలం గుల్లపాడు శివారులో అక్రమంగా పేకాట నిర్వహిస్తున్న స్థావరంపై ద్వారకాతిరుమల ఎస్సై టి. సుధీర్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు గురువారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.16,600 నగదు మరియు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు.

నిందితులపై జూద నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై టి. సుధీర్ బాబు తెలిపారు. జూదం, అక్రమ కార్యకలాపాలకు ఆస్కారం లేదని, ఇలాంటి దాడులు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు. స్థానికులు కూడా జూదానికి దూరంగా ఉండాలని సూచించారు.

# భద్రాచలం మండల స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశమై మండలంలోని అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు.

సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా ఆరోగ్య శాఖ అధికారులు వైరల్ జ్వరాలు, సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

అదేవిధంగా ప్రజలకు అవసరమైన సేవలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందించేందుకు ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో వేగవంతమైన చర్యలు - - 46వ వార్డులో ప్రమాదకర మట్టి గోడ తొలగింపు





**●- సమిండ్ల వాణి శ్రీనివాస్ మున్సిపల్ చైర్‌పర్సన్**

జగిత్యాల పట్టణంలోని 46వ వార్డులో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పాత మట్టి గోడ ప్రమాదకరంగా మారి స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నట్లు, అలాగే ఒక ఇంటి పైకప్పు దెబ్బతిన్నట్లు స్థానిక కౌన్సిలర్ అనీస్ ఖుతీజా (అహ్మద్) మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి సమిండ్ల వాణి శ్రీనివాస్ గారి దృష్టికి తీసుకువచ్చారు.

విషయం తెలుసుకున్న వెంటనే మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి సమిండ్ల వాణి శ్రీనివాస్ గారు మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్ గారు, మున్సిపల్ అధికారులతో కలిసి సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదకరంగా ఉన్న పాత మట్టి గోడను జేసీబీ సహాయంతో వెంటనే తొలగించి ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా తక్షణ చర్యలు చేపట్టారు.

అనంతరం వర్షాల కారణంగా ఇంటి పైకప్పు దెబ్బతిన్న కుటుంబ సభ్యులను పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున అందించాల్సిన సహాయాన్ని అందించేలా చర్యలు తీసుకుంటామని చైర్‌పర్సన్ హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పాత గోడలు, శిథిలావస్థలో ఉన్న భవనాలు, నీటి నిల్వలు లేదా ఇతర ప్రమాదకర పరిస్థితులు కనిపించిన వెంటనే జగిత్యాల మున్సిపాలిటీకి సమాచారం అందించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు జగిత్యాల మున్సిపాలిటీ టోల్ ఫ్రీ నంబర్ -- 7330653331 కు సంప్రదించాలని సూచించారు. ప్రజల భద్రతే మున్సిపాలిటీ ప్రథమ ప్రాధాన్యత అని, సమస్యల పరిష్కారానికి మున్సిపల్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, స్థానిక కౌన్సిలర్ అనీస్ ఖుతీజా (అహ్మద్), టీపీబీఓ శ్రీకర్ మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# మద్దిరెవులలో ఇంటింటికి కూటమి ప్రభుత్వ పథకాల ఫలాలు కార్యక్రమం





లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామంలో రెడ్డివారి పల్లి,రాచపల్లి,

నందు డోర్ టు డోర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, టిడిపి నాయకులు ముమ్మిడి ఎర్రం రెడ్డి కావలి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని వారు మాట్లాడుతూ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఆయన సోదరుడు లక్ష్మి ప్రసాద్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ ఆదేశాల మేరకు గ్రామ కార్యకర్తలతో కలిసి, ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రాంప్రసాద్ రెడ్డి నాయకత్వంలో జరిగిన అభివృద్ధి గురించి, తల్లికి వందనం ,ఉచిత సిలిండర్ , ఆడవారికి ఫ్రీ బస్సు, ప్రతి పల్లెకు సీసీ రోడ్లు, మొదలగు ఎన్నో అభివృద్ధి పనులు రాంప్రసాద్ నాయకత్వంలో చేశామని, ఇక మీదట కూడా మంత్రిగారి ఆదేశాల మేరకు మన గ్రామ అభివృద్ధికి, కృషి చేస్తామని ప్రతి ఒక్కరికి ఉపాధి పని కల్పించేలా చేసామని, ప్రతి ఇంటి గడప వెళ్లి గ్రామంలో ఉన్నటువంటి లోటుపాటులను కనుగొని, మంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చేస్తామని వివరించామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో, ముమ్మిడి ఎర్రం రెడ్డి, కావలి ఆంజనేయులు, సుంకర వెంకటరమణ, కట్టమీద ఆంజనేయులు,గంట వెంకటకృష్ణ, బూడిదగుంటపల్లి వెంకటరమణ, భాస్కర్ రాజు, రాయచోటి రమణయ్య, ఖాదర్ వలీ, గోపాల్ రాజు, డీలర్ చంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు, శంకర,జానకిడు నరప్ప,జానకిడు బాలు రమణయ్య,బాలకృష్ణ, జానకిడు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

# సత్తాల గ్రామంలో టీడీపీ డోర్ టు డోర్ - ప్రభుత్వ పథకాలు వివరించిన నాయకులు



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మరియు గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు ద్వారకాతిరుమల మండలం సత్తాల గ్రామపంచాయతీలో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు.

రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, ద్వారకాతిరుమల మండల టీడీపీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, గోపాలపురం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పాతూరు సహృదయ, మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఇందేటి అబ్రహం, నాయకులు నాదెళ్ల వెంకటేశ్వరరావు, బాదిన సత్యనారాయణ, కొత్తపల్లి వెంకటేశ్వరరావుతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా చర్యలు తీసుకుంటామని నాయకులు తెలిపారు.



## .ప్యారడైజ్..
## ప్రత్యేక పాట సన్నాహాలు

కథానాయకుడు నాని.. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కలయికలో రూపొందుతున్న చిత్రం 'ది ప్యారడైజ్'. 'దసరా' విజయం తర్వాత ఈ ఇద్దరి నుంచి వస్తున్న రెండో సినిమా ఇది. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ చిత్రం తాజాగా క్లైమాక్స్‌తో పాటు మొత్తం టాకీ పార్ట్‌ని పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు పాటల చిత్రీకరణకు సిద్ధమవుతున్నారు. దీనిలో భాగంగా ప్రత్యేక గీతం కోసం హైదరాబాద్‌లో ఓ భారీ సెట్‌ని సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ పాట కోసం కీర్తి సురేశ్ పేరు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఇక మరోవైపు ఆగస్టు తొలి వారంలో ఓ చిన్న టీజర్‌తో విడుదల తేదీపై స్పష్టత ఇచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇది 1980ల నాటి సికింద్రాబాద్ నేపథ్యంలో సాగే పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్నట్లు తెలిసింది. నాని ఇందులో జడల్‌గా విభిన్నమైన పాత్రలో అలరించనున్నారు. మోహన్‌బాబు ప్రతినాయక పాత్ర పోషిస్తున్నారు. కయాదు లోహర్ కథానాయిక. ప్రస్తుతం తుది దశలో ఉన్న ఈ చిత్రాన్ని సెప్టెంబరు నెలాఖరున తెరపైకి తీసుకు రానున్నట్లు ప్రచారం వినిపిస్తోంది.




## అబ్బురపరిచేలా..
## 'రామాయణ' ట్రైలర్

సినీ ప్రియులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న 'రామాయణ' ట్రైలర్ వచ్చేసింది. నితీశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, రావణుడి పాత్రలో యశ్ నటించారు. మొదటి భాగం ఈ ఏడాది దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా విడుదల చేసిన ట్రైలర్‌లో విజువల్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి . రూ.4000 కోట్ల బడ్జెట్‌తో ఈ చిత్రం రూపొందుతోంది. ఇక ఈ సినిమాలో లక్ష్మణుడిగా రవి దూబే, భరతుడిగా ఆదినాథ్ కొఠారే, శతృఘ్నుడిగా నితీశ్ శర్మ నటిస్తున్నారు. రామానంద్ సాగర్ ఆవిష్కరించిన ధారావాహికలో రాముడిగా కనువిందు చేసిన అరుణ్ గోవిల్ ఇప్పుడు దశరథుడిగా నటిస్తున్నారు. ఇక కౌసల్యగా ఇందిరా కృష్ణన్, కైకేయిగా లారాదత్త, సుమిత్రగా సోనల్ ఝా కనిపించనున్నారు. సీబా చద్దా.. మంధర పాత్ర పోషిస్తుండగా, శిశిర్ శర్మ వశిష్ఠ మహర్షిగా, అజింక్య దేవ్ విశ్వామిత్ర మహర్షిగా చేస్తున్నారు.

## 'సైమా' నామినేషన్స్..
## తెలుగులో టాప్ 'మిరాయ్'




మరో అవార్డుల వేడుకకు రంగం సిద్ధమైంది. దక్షిణాది చిత్రాల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఇచ్చే 'సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్' (సైమా) వేడుక త్వరలో జరగనుంది. ఇందులో భాగంగా 2025లో బాక్సాఫీస్‌ను పలకరించిన పలు చిత్రాలు వివిధ కేటగిరీల్లో నామినేషన్స్ దక్కించుకున్నాయి. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ సినిమాలకు సంబంధించి అత్యధిక నామినేషన్స్ దక్కించుకున్న సినిమాల వివరాలను గురువారం 'సైమా' అవార్డుల కమిటీ ప్రకటించింది.

**తెలుగు నుంచి 'మిరాయ్' టాప్**

తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో వచ్చిన ఫాంటసీ అడ్వెంచర్ ఫిల్మ్ 'మిరాయ్' . గతేడాది విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. అంతేకాదు రూ.140 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఇప్పుడు 'సైమా' అవార్డ్స్ వివిధ కేటగిరిల్లో ఏకంగా 11 నామినేషన్స్ దక్కించుకుంది. దీని తర్వాత అనిల్ రావిపూడి-వెంకటేశ్‌ల ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీకి 10 నామి నేషన్స్ దక్కాయి. నాగచైతన్య నటించిన 'తండేల్', చిన్న చిత్రంగా విడుదలై మంచి విజయాన్ని అందుకున్న 'కోర్ట్'కు మూవీలు చెరో 9 నామినేషన్స్‌ను సొంతం చేసుకున్నాయి. సెప్టెంబరు 11, 12 తేదీల్లో జరిగే వేడుకల్లో ఈ అవార్డులను ప్రదానం చేయనున్నారు.

## అప్పటి వరకూ నా
## పుట్టినరోజు తెలీదు: ధనుష్



నాలుగో తరగతి వరకూ తనకు పుట్టినరోజు ఎప్పుడో కూడా తెలియదన్నారు కోలీవుడ్ అగ్రకథానాయకుడు ధనుష్ . చెన్నైలో అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఆయన బాల్యాన్ని గుర్తుచేసుకున్నారు."జులై 28 నాకు ఒక సాధారణ తేదీ మాత్రమే. చిన్నతనంలో నా ఫ్రెండ్స్ వాళ్ల పుట్టినరోజుకు కొత్తడ్రెస్‌లు వేసుకుని చాక్లెట్లు పంచుతుంటే కొత్తగా అనిపించేది. నేను నాలుగో తరగతి చదివే వరకు నా పుట్టినరోజు ఎప్పుడు వస్తుందో కూడా నాకు తెలియదు. స్కూల్లో వాళ్లను చూసి నేను కూడా అలా వేడుక చేసుకోవాలని అనుకునేవాడిని. ఇదే విషయాన్ని మా అక్కకు చెప్పాను. అప్పుడు తను నా పుట్టినరోజు జులై 28 అని చెప్పింది. మా అమ్మనాన్న మాకు కేవలం దీపావళి, సంక్రాంతికి మాత్రమే కొత్త డ్రెస్‌లు కొనేవాళ్లు. బర్త్‌డేకు కూడా కొనాలని గోల చేసి కొనిపించుకొన్నా. నా దగ్గర ఉన్న డబ్బులతో ఆశ చాక్లెట్ కొని పంచేవాడిని. స్కూల్లో చాక్లెట్స్ పంచుతుంటే ఎంతో ప్రత్యేకంగా అనిపించేది" అని ధనుష్ చెప్పారు.రాజకీయాల్లోకి ధనుష్.. అభిమానులకు పిలుపునిచ్చిన హీరో ఇక ఏళ్లు గడిచేకొద్దీ తనకు పుట్టినరోజు మీద ఆసక్తి పోయిందని ఆయన తెలిపారు. చిన్నప్పుడు ఆ ఒక్క రోజే తనకు ప్రపంచంలా అనిపించేదని.. కానీ ఇప్పుడు తన పుట్టినరోజును అభిమానులు ఇంత సెలబ్రేట్ చేసుకోవడం చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని చెప్పారు. అలాగే తన అభిమానులు కేవలం సినిమాల వేడుకలకే పరిమితం కాకుండా స్థానికంగా ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ఓటీటీలో వరలక్ష్మి 'పోలీస్ కంప్లైంట్'.. స్ట్రీమింగ్ ఎక్కడంటే?



వరలక్ష్మీ శరత్ కుమార్, నవీన్ చంద్ర, కృష్ణసాయి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'పోలీస్ కంప్లైంట్' . సంజీవ్ మేగోటి దర్శకుడు. జూన్ 12న విడుదలైన ఈ మూవీ ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా ఆగస్టు 31వ తేదీ నుంచి ఈ మూవీ స్ట్రీమింగ్ కానుంది. 'రియాక్షన్ ఆఫ్ కర్మ' అనే వైవిధ్యభరితమైన కాన్సెప్ట్‌తో ఈ చిత్రం రూపొందింది. తెలుగుతో పాటు, కన్నడ భాషలోనూ ఈ మూవీ అందుబాటులోకి రానుంది.ఇంతకీ కథేంటంటే..ఒక గర్భిణి మహిళ దారుణ హత్యకు గురవుతుంది. క్షుద్రపూజల కోణంలో జరిగినట్లు భావించే ఈ మర్డర్ మిస్టరీ కేసు, సరైన ఆధారాలు లేక మూలనపడిపోతుంది. సరిగ్గా అప్పుడే, అద్వైత అనే ఒక చిన్నారి ఎవరినైతే 'డాడీ' అని పిలుస్తుందో, వారంతా వరుసగా ప్రాణాలు కోల్పోతుంటారు. ఈ విచిత్రమైన కేసును ఛేదించడానికి రంగంలోకి దిగుతుంది పోలీస్ ఆఫీసర్ (వరలక్ష్మి శరత్‌కుమార్). దర్యాప్తు తీవ్రమయ్యే కొద్దీ ఆమె భర్త డాక్టర్ రామ్ (నవీన్ చంద్ర) అసలు స్వరూపం బయటపడుతుంది. అప్పుడు ఆ పోలీస్ ఆఫీసర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంది? ఈ వరుస మరణాల వెనుక ఉన్న అసలు రహస్యం ఏంటి? మూఢనమ్మకాలు, అవినీతి, కర్మ సిద్ధాంతం చుట్టూ తిరిగే ఈ కథ చివరకు ఎలాంటి ముగింపునకు చేరిందనేదే మిగతా సినిమా.



## మిస్టరీ థ్రిల్లర్‌కు హారర్
## మేళవింపుగా జాక్వెలిన్ చిత్రం?

వైవిధ్యమైన పాత్రల్లో గ్లామర్‌కు నటనను జోడించి.. మరోవైపు కుర్రకారుని ఉర్రూతలూగించే ప్రత్యేక గీతాలతో ఆకట్టుకుంటుంది అందాల తార జాక్వెలిన్ ఫెర్నాండెజ్. ఈ మధ్యే 'వెల్‌కమ్ టు ది జంగిల్'లో కనిపించి ప్రేక్షకుల్ని అలరించింది. జాక్వెలిన్ ఓ హారర్ జానర్ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లుగా ఇటీవల జోరుగా ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ సినిమాని హిందీ చిత్రం 1964లో వచ్చిన 'వహ్ కౌన్ థీ' మిస్టరీ థ్రిల్లర్ ఆధారంగా రూపొందించనున్నట్లు తెలుస్తోంది. "జాక్వెలిన్ ఓ హారర్ చిత్రంలో ప్రధాన పాత్రలో నటించేందుకు అంగీకరించారు. ఈ సినిమాని భయానక వాతావరణంతో కూడిన ఓ చిన్న గ్రామంలో చిక్కుకున్న అమ్మాయి.. బయటపడడానికి చేసే పోరాటాల చుట్టూ తిరిగే కథాంశంతో రూపొందనుంది. ఇందులో జాక్వెలిన్‌పై ప్రత్యేక యాక్షన్ ఘట్టాలను తెరకెక్కించనున్నారు. త్వరలోనే ఈ చిత్రాన్ని సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నార"ని జాక్వెలిన్ సన్నిహిత వర్గాల సమాచారం.